నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 30, జూన్ 2023
16 పేజీలు



# భక్తిశ్రద్ధలతో బక్రీద్



2లో...

ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి, ప్రజాప్రతినిధులు, నాయకులు

# మన పాలనలో అభివృద్ధి సంక్షేమం ఉంది





- తుంగతుర్తిలో అభివృద్ధికి రూ.2600 కోట్లు
- సంక్షేమానికి రూ.3600 కోట్లు
- లక్ష 41 వేల 57 ఎకరాలకు నీళ్లు
- భారతదేశంలో ధాన్యం దిగుబడిలో తెలంగాణ నెంబర్ వన్
- రైతులకు రైతు భీమా, రైతు బంధు అందిస్తున్నాం
- హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా కిషోర్‌ను గెలిపించాలి



**తిరుమలగిరి, ప్రభాతవార్త :** తుంగతుర్తి నియోజకవర్గంలో తిరుమలగిరి పట్టణంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి జరిగిన ప్రగతి నివేదన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో అభివృద్ధి సంక్షేమం జోడెద్దుల బండిలా నడుస్తుందని బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహణ రాష్ట్ర అధ్యక్షులు, పురపాలక, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. గురువారం తిరుమలగిరి మండల కేంద్రంలో తుంగతుర్తి ప్రగతి నివేదన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో అభివృద్ధికి 2600 కోట్లు, సంక్షేమానికి 3600 కోట్లతో అభివృద్ధి సాధించామన్నారు. గోదావరి జలాలతో తుంగతుర్తి నియోజకవర్గంలో లక్ష 41 వేల 57 ఎకరాలకు నీళ్లు అందిస్తున్నామని దీని ద్వారా ఆయకట్టు పెంచామన్నారు. దేశంలో ధాన్యం దిగుబడికి తెలంగాణ నెంబర్ వన్ అయితే రాష్ట్రంలో ఉమ్మడి నల్గొండ జిల్లా నెంబర్ వన్

16లో...

## గ్రూప్ - 4 పరీక్షకు
# సర్వం సిద్ధం



- జిల్లాలో 97 పరీక్షా కేంద్రాలు
- హాజరు కానున్న 30,315 మంది అభ్యర్థులు
- 15 నిమిషాలు ముందే

**ప్రభాతవార్త, సూర్యాపేట :** జిల్లాలో జూలై 1న నిర్వహించే టిఎస్‌పిఎస్‌సి గ్రూప్ - 4 పరీక్ష పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఈ మేరకు చీఫ్ సూపరింటెండెంట్‌లు, రూట్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్ల నిమామకం పూర్తి అయింది. జిల్లా స్థాయిలో అధికారులతో సమావేశాలు నిర్వహించి పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలను చర్చించారు. జిల్లాలో 97 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 30,315 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు. సూర్యాపేటలో 42, కోదాడలో 23, చివ్వెంల 1, ఆత్మకూరు 1, నూతనకల్ 2, పెన్‌పహాడ్ 1, గరిడేపల్లి 1, నేరేడుచర్లలో 5, చిలుకూరులో 3, హుజూర్‌నగర్‌లో 7, మునగాలలో 1, నడిగూడెంలో 1, అనంతగిరి 1, చిలుకూరులో 1, తిరుమలగిరి 2, తుంగతుర్తిలో 5 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 22 రూట్లుగా విభజించారు. చీఫ్ సూపరింటెండెంట్‌లు, లైజనింగ్, రూట్ ఆఫీసర్లు పకడ్బందీగా

2లో...

## ప్రైవేటు పాఠశాలల
# ఇష్టారాజ్యం

- పాఠ్యపుస్తకాలు, సామాగ్రి పేరుతో దోపిడీ
- నల్లగొండ జిల్లాలో జోరుగా విద్యావ్యాపారం
- విద్యాసంఘాలు ధర్నాలు చేస్తున్నా స్పందించని అధికారులు




**ప్రభాతవార్త-నల్లగొండ :** పాఠశాలలు ప్రారంభమయ్యాయి. అదే సమయంలో విద్యావ్యాపారం జోరుగా సాగుతోంది. ఓ వైపు విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు, బూట్ల కొనుగోళ్లు..మరోవైపు ఫీజుల మోత..తల్లిదండ్రులపై ఒక్కసారిగా భారం పడింది. ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్య, రాత పుస్తకాల పేరిట నిలువు దోపిడీ చేస్తున్నారు. బయట మార్కెట్‌లో కొనడానికి ఒప్పుకోరు..వారు చెప్పిన పబ్లిషర్స్ పుస్తకాలనే కొనాలని అడ్డగోలుగా వసూలు చేస్తున్నారు.

2లో...

# ప్రైవేటు పాఠశాలల ఇష్టారాజ్యం

మొదటి పేజీ తరువాయి




బయట మార్కెట్‌లో వస్తువుల ధరలు..పలు ప్రైవేటు పాఠశాలల్లో లభించే వాటికి చాలా వ్యత్యాసం ఉంటోంది. నర్సరీ నుంచి అయిదో తరగతి వరకు పుస్తకాలు, బూట్లు, ఏకరూప దుస్తులు, బ్యాడ్జీలు, గుర్తింపు కార్డులు, బ్యాగులు, కవర్లు, పెన్నులు, పెన్సిళ్ల తదితర సామాగ్రికి రూ.4,500 నుంచి రూ.7,500 వరకు ఖర్చవుతోంది. కొన్ని బడులు వీటిని స్వయంగా విక్రయిస్తుండగా..మరికొన్ని ప్రత్యేక విక్రయశాలలు, పుస్తక విక్రయ కేంద్రాలతో ఒప్పందం చేసుకొని వ్యాపారం సాగిస్తున్నాయి. ఏకరూప, ప్రత్యేక వారాల్లో వేసే దుస్తులకు రూ.వేలల్లో వసూలు చేస్తున్నారు. అన్నీ కొంటేనే పాఠ్యపుస్తకాలు ఇస్తామని మెలిక పెడుతున్నారు. వీటితోపాటు అదనంగా ఐఐటి, నీట్ సిలబస్ పేరుతో దోపిడీ చేస్తున్నారు.

### వెన్నముకపై ఒత్తిడి...

2018లో జీవో 1ని విడుదల చేస్తూ పాఠ్యపుస్తకాల బరువును తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. పాఠ్యపుస్తకాలు బరువు తగ్గించకపోగా ఏటా ఆయా పాఠశాలలు పోటీపడి పుస్తకాల సంఖ్య పెంచుతున్నాయి. ప్రస్తుతం 1-5 తరగతుల వారికి 6-12కిలోల వరకు పుస్తకాల బరువు ఉంటోంది. 6నుంచి 10వ తరగతుల వారు సగటున 17 నుంచి 20కిలోల బరువు మోయాల్సి వస్తోంది.

### నిబంధనలు పట్టించుకోరు..

విద్యాశాఖలో జీవో 1కి ప్రాధాన్యం ఉంది. దీని ప్రకారం బహిరంగ మార్కెట్‌లోనే పుస్తకాలు అమ్మాలి. దుస్తులు, ఇతర సామాగ్రి పాఠశాలలో అమ్మొద్దు. ఒకవేళ పుస్తకాలు అమ్మితే బహిరంగ మార్కెట్ కంటే ఎక్కువ ధర తీసుకోవద్దు. ఈ జీవోకు ప్రైవేటు బడులు తిలోదకాలిచ్చాయి. ప్రభుత్వ ముద్రిత పుస్తకాలే ఇవ్వాలి..ప్రస్తుతం ఇది కాగితాలకే పరిమితమైంది. ప్రైవేటు పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన పాఠ్యపుస్తకాలనే ఉపయోగించాలి. చాలా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఐఐటి, నీట్ పేరుతో ఇతర పుస్తకాలు అంటగడుతున్నాయి. తామే సొంతంగా మెటీరియల్ తయారు చేశామంటూ హెడ్ ఆఫీసు నుంచి వచ్చాయంటూ కొత్త పుస్తకాలు




అందజేస్తున్నారు.

**మొక్కుబడిగా తనిఖీలు: ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్...**

పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు టై,బెల్టు తదితర సామాగ్రి పేరుతో ప్రైవేటు పాఠశాలలు బహిరంగ దోపిడీ గురించి విద్యాశాఖ అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదు. ఇటీవల నల్లగొండ జిల్లాలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజుల వసూలు చేస్తున్నట్లు, పాఠ్యపుస్తకాల పేరుతో దోపిడీని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టాం. విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశాము. కానీ, తనిఖీలు చేయడంలో విద్యాశాఖాధికారులు జాప్యం చేస్తున్నారు. ఒక వేళ తనిఖీలు నిర్వహించినా. .మొక్కుబడి హెచ్చరికలతో సరిపెడుతున్నారు. పాఠ్యపుస్తకాలు, సామాగ్రి రేటును పెంచారు: నందిని, గృహిణి, నల్లగొండజిల్లా కేంద్రంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అధిక మొత్తంలో ఫీజు వసూలు చేస్తున్నాయి. గతేడాది కంటే అదనంగా ఈ విద్యాసంవత్సరం పాఠ్యపుస్తకాలు, ఇతర సామాగ్రి పేరుతో రూ.2,500 వరకు పెంచారు. మా అమ్మాయి ప్రస్తుతం నాలుగో తరగతి ఒక ప్రైవేటు పాఠశాలలో చదువుతోంది. పాఠ్యపుస్తకాలు, ఇతర స్టడీ మెటీరియల్ పేరిట రూ.5,500 వసూలు స్తున్నారు.

### కఠిన చర్యలు తీసుకుంటాం...

ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్య,రాత పుస్తకాలు, ఇతర సామాగ్రి విక్రయాలపై క్షేత్రస్థాయిలో విచారించి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా మండలాల ఎంఈవోలకు ఇప్పటికే ఆదేశాలిచ్చాం. ఎవరైనా విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు.






# గ్రూప్ - 4 పరీక్షకు సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి

పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నారు. శుక్రవారం ఆయా పరీక్షా కేంద్రాల్లో ఇన్విజిలేటర్ల సమావేశాలు నిర్వహించి సూచనలు, సలహాలు ఇవ్వనున్నారు. పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలను కల్పించారు. దివ్యాంగ అభ్యర్థులకు కింది ఫ్లోర్‌లో ఉన్న గదులను కేటాయించేలా చర్యలు తీసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్‌లు, వాచ్‌లు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించరు. ఇన్విజిలేటర్లు సైతం సెల్‌ఫోన్‌లను తీసుకెళ్లకూడదు. అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, బూట్లకు అనుమతి లేదు. పరీక్షా కేంద్రాల్లోకి హాల్‌టిక్కెట్, ఐడి కార్డును తప్పనిసరిగా అభ్యర్థులు తీసుకెళ్లాలి. లేని పక్షంలో అనుమతించరు. పరీక్షా సమయానికి 15 నిమిషాలు ముందే గేట్లు మూసివేయనున్నారు. ఉదయం పరీక్షకు 8 గంటలకు, మధ్యాహ్నం పరీక్షకు 1 గంటల నుండి అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. అభ్యర్థులు ప్రశ్నాపత్రాలపై సమాధానాలను మార్కు చేయకూడదు. ఓఎంఆర్ పత్రంలో బ్లూ, బ్లాక్ పెన్నులతోనే పరీక్షా కేంద్రం కోడ్, హాల్ టిక్కెట్, ప్రశ్నాపత్రం నెంబర్‌లను రాయాల్సి ఉంటుంది. నెంబర్ సరిగ్గా వేయకపోయినా, బ్లూ, బ్లాక్ పెన్నులు కాకుండా ఇతర ఏ పెన్ను ఉపయోగించినా ఓఎంఆర్ చెల్లుబాటు కాదు. ఓఎంఆర్‌లో వివరాలన్నీ అభ్యర్థులు పూర్తి చేయాల్సి ఉంటుంది. బయోమెట్రిక్ తప్పనిసరి. నామినల్ రోల్‌లో సంతకం తరువాత ఎడమ చేతి బొటనవేలి ముద్ర తప్పనిసరి. ఇందుకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించారు. ప్రతి అర్ధ గంటకొకసారి బెల్ కొడతారు. చివరి ఐదు నిమిషాల సమయంలో వార్నింగ్ బెల్ కొడతారు. పరీక్షల్లో ఎలాంటి అవకతవకలకు పాల్పడినా అందుకు బాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోనున్నారు. గతంలో ప్రశ్నాపత్రాలు లీకవడంతో ఈ సారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్‌తో పాటు పోలీస్ బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తున్నారు.

# అసమానమైన వ్యక్తికి.. అరుదైన గౌరవం



వెంకటరమణచౌదరికి తెలుగు రత్న అవార్డు ప్రధానం..

**అవార్డుతో బాధ్యత మరింత పెరిగింది : (జంగ లక్ష్మణ్‌యాదవ్)**

ప్రభాతవార్త-మిర్యాలగూడ : నిరాండంబరత..నిస్వార్థమైన ప్రజాసేవ, ప్రజలే కుటుంబమంటూ గ్రామస్వరాజ్య స్థాపనలో భాగంగా గ్రామాభివృద్ధికి ధ్యేయంగా పనిచేసిన తనకు లభించిన అపూర్వ గౌరవం మా గ్రామ ప్రజలందరికి చెందుతుందని తెలుగు రత్న అవార్డు గ్రహీత, శ్రీనివాస్‌నగర్ సర్పంచ్ భోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి) అన్నారు. ఇటీవల జాతీయ గ్రామ గ్రామీణ్ పంచాయతీ అవార్డులో భాగంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ సర్పంచ్ వెంకటరమణచౌదరి(బాబి)ని తెలుగు ఉగాది మహోత్సవాలు జయహో భారతీయం 6వ వార్షికోత్సవ సందర్భంగా తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా వారి ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో వేలాది మంది అహుతులు మధ్య రాష్ట్ర ఉన్నతాధికారుల సమక్షంలో తెలుగురత్న అవార్డుప్రధానం చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ తెలంగాణలో నూతన గ్రామపంచాయతీల ఏర్పాటులో భాగంగా అవిష్కరించిన తమ గ్రామపంచాయతీని ప్రభుత్వం అందించే నిధులను ప్రజా భాగస్వామ్యంతో, ప్రత్యేక కార్యాచరణతో ప్రణాళికబద్ధంగా, శాశ్వత ప్రాతిపదికన వనరుల కల్పన ధ్యేయంగా నిస్వార్థంగా పనిచేసిన తనకు లభించిన ఈ అరుదైన గౌరవాన్ని మా గ్రామ ప్రజలకు అంకితమిస్తున్నారు. ఈ సందర్భంగా అయన నిర్వాహకులు ఘనంగా సన్మానించి, అభినందించారు. అవార్డు గ్రహీతను పలువురు ప్రశంసించారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీలక్ష్మీనారాయణ మహాయజ్ఞం

**తొలి ఏకాదశి పర్వదినాన వార్షిక యజ్ఞానికి అంకురార్పణ**



కట్టంగూర్, జూన్ 29 ప్రభాతవార్త : లోక కళ్యాణార్థం జిల్లాలోనే ఏకైక శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయంగా ప్రసిద్ధి చెందిన కట్టంగూర్ మండలకేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినోత్సవం రోజున శ్రీ లక్ష్మీనారాయణ స్వామి మహాయజ్ఞానికి అంకురార్పణ జరిగింది.లోక సుభిక్షాన్నికాంక్షిస్తూ ప్రతి ఏకాదశి రోజున శ్రీలక్ష్మీనారాయణ మహాయజ్ఞాన్ని నిర్వహించాలని సంకల్పించి శయనా ఏకాదశి పర్వదినమైన గురువారం రోజు ఆలయ ప్రాంగణంలో తొలి లక్ష్మీ నారాయణస్వామి వారి మహాయజ్ఞాన్ని వేదమంత్రోచ్చరణల మధ్య భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి శ్రీరామడుగు శ్రీనివాస శర్మ శశిరేఖా దంపతులు వార్షిక యజ్ఞ కార్యక్రమానికి అంకురార్పణ చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత శ్రీ లక్ష్మీనారాయణస్వామి మహాలక్ష్మి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించిన అనంతరం మహా యజ్ఞాన్ని వేదమంత్రాల తో నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు యజ్ఞానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ మహత్తర ఫలితాన్ని అందించే శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి మహా యజ్ఞాన్ని ప్రతి ఏకాదశి పర్వదినోత్సవంరోజున మళ్లీ వచ్చే ఏడాది తొలి ఏకాదశి వరకు 26 ఏకాదశి యజ్ఞాలను నిర్వహిస్తామన్నారు.ఈయజ్ఞం క్రతువులో పాల్గొని భక్తి శ్రద్ధలతో ప్రార్థిస్తే మహత్తర ఫలితం కలుగుతుందని,కోరిన కోరికలు నెరవేరుతాయన్నారు. గతంలో 2007లో ఆలయంలో ఈ యజ్ఞాన్ని నిర్వహించా మని, రెండోసారి ఆలయంలో ఏకాదశి యజ్ఞాలను నిర్వహించాలని సంకల్పించామన్నారు. ప్రతిపక్షం రోజులకు వచ్చే ఏకాదశి పర్వదినం రోజున యజ్ఞం నిర్వహిస్తామని, ఆసక్తిగల భక్తులు తనను సంప్రదించి పూజా కార్యక్రమాల్లో పాల్గొనవచ్చునన్నారు. ఈపూజా కార్యక్రమాల్లో పూజారి రుద్రభట్ల జితేందర్‌శర్మ, ఇల్లెందుల కృష్ణమూర్తి,రామ్మూర్తి,రాపోలు వెంకటేశ్వర్లు, బండారు అరుణ్‌గుప్తా, రెడ్డిపల్లి సైదులు, గుండు స్వరూప, ఇల్లెందుల మన్నెమ్మ, సంధ్య



మ్మ, కొత్త శోభ, గుడిపాటి పద్మ, బండారు నాగమ్మ, కడవేరు కృష్ణవేణి, గద్దం చంద్రకళ, పోగుల పూలమ్మ, లింగంపల్లి ఎల్లమ్మ పాల్గొన్నారు.

# సర్వమత సమానత్వమే ప్రభుత్వ లక్ష్యం

*కోదాడ రూరల్, జూన్ 29 ప్రభాతవార్త*



బక్రీద్ పర్వదినం త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని, తెలంగాణ ప్రభుత్వం సర్వమత సమానత్వానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం బక్రీద్ పర్వదినం సందర్భంగా పట్టణంలో ప్రత్యేక ప్రార్ధనల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆకలితో ఉన్న పేద వాళ్లకు కడుపు నింపాలని, మనకున్న సంపదలో ఎంతో కొంత దానం చేయాలని బక్రీద్ పండుగ ఉద్దేశ్యమన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని కులాలు, మతాల వారి పండుగలో భాగస్వామ్యమై పండుగల ప్రాధాన్యతను పెంచిందన్నారు. ముస్లింల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. ముస్లిం పిల్లలు విద్యాపరంగా అభివృద్ది చెందాలని మైనార్టీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి వసతితో కూడిన నాణ్యమైన కార్పోరేట్ స్తాయి విద్యనందిస్తుందన్నారు. ముస్లింల ఆడపిల్లల వివాహానికి షాదీముబారక్ పేరుతో రూ. 1,16,000 కట్న కానుకలు అందజేసి సీఎం కెసిఆర్ మేనమామగా అండగా నిలిచారన్నారు. శిథిలమైపోతున్న మసీదులు, షాదీఖానాలు, ఈద్గాలకు లక్షల రూపాయలు బడ్జెట్ మంజూరు చేసి ప్రభుత్వం అభివృద్ది చేసిందన్నారు. మైనార్టీ కార్పోరేషన్ ద్వారా రుణాలు అందజేస్తూ యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తుందన్నారు. అందరితో పాటు పెన్షన్లు, రైతుబంధు, రైతు భీమా పథకాలను వర్తింపజేస్తూ ముస్లింల అభివృద్దికి తెలంగాణ ప్రభు త్వం ఎంతో కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మస్లిం మత పెద్దలు, పట్టణ కౌన్సి లర్లు, నాయకులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

*కోదాడ రూరల్, జూన్ 29 ప్రభాతవార్త*



ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం కెసిఆర్ ఆపద్బాంధవుడని, వారి ఆరోగ్యానికి భరోసాగా ముఖ్యమంత్రి సహాయనిధిని ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని కోదాడ పట్టణ, కోదాడ, చిలుకూరు, అనంతగిరి, మునగాల, నడిగూడెం, మోతె మండలాలకు చెందిన 137 మంది లబ్దిదారులకు రూ. 60,67 లక్షల సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కును భాదితులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆపద సమయంలో వైద ్య ఖర్చుల కోసం భాదిత కుటుంబాలకు సీఎం కెసిఆర్ అందజేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తుందన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది ప్రాణాలుఎ నిలబడుతున్నా యన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిది నిరుపేదలకు వరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు కవితరెడ్డి, యాతాకుల జ్యోతి, చుండూరు వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, ఆయా మండలాల సమన్వయ కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

*మునగాల, జూన్ 29 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన మునగాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో గురువారం తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకువజామున తలంటుస్నానాలను ఆచరించి ఆలయాల్లో చేపట్టిన పూజల్లో పాల్గొన్నారు. మండల పరిధిలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా మండలంలోని బరాఖత్‌గూడెం, నర్సింహాపురం, రేపాల, తాడ్వాయి తదితర గ్రామాల్లోని దేవాలయాల్లో తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. అభిషేకాలు, పూజల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. జాగరణ చేశారు. పేల పిండిని నైవేద్యంగా సమర్పించారు. తీర్ధప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ పర్వదిన వేడుకలు

*నడిగూడెం, జూన్ 29 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లింలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. భక్తి, త్యాగం, కరుణలకు బక్రీద్ ప్రతీకగా పేర్కొన్నారు. సమాజహితాన్ని కోరుకునే పర్వదినం బక్రీద్. ఈ మాసం ప్రారంభంలోనే ముస్లింలు భక్తి ప్రపత్తులతో హజ్ తీర్ధయాత్రకు బయలుదేరుతారు. సౌదీ అరేబియాలోని మక్కా నగరానికి చేరుకుని ప్రార్ధనలు చేపడతారు. త్యాగనిరతితో పాటు స్వార్ధం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవతను వెదజల్లడమే బక్రీద్ పండుగ పరమార్ధంగా పేర్కొంటున్నారు. ముస్లింల సంప్రదాయం ప్రకారం బక్రీద్ పండుగను నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దేవబత్తిని వెంకటనర్స య్య ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

## అమరవీరుడు నాయక్ గోపాల్ విగ్రహావిష్కరణ

*కోదాడ టౌన్, జూన్ 29 ప్రభాతవార్త*

భారత్, పాక్ మధ్య జరిగిన కార్గిల్ యుద్ధంలో అమరుడైన నాయక్ పి. గోపయ్య విగ్రహాన్ని ఇండియన్ వెటరన్స్ ఆధ్వర్యంలో జూలై 2న ఆవిష్కరించనున్నట్లు జిల్లా అధ్యక్షులు గుండా మధుసూదన్‌చౌదరి ఒక ప్రకటనలో తెలియజేశారు. దేశానికి వారు చేసిన సేవలను ప్రతి ఒక భారతీయుడు గుర్తు పెట్టుకోవాలన్నారు. అందులో భాగంగానే మొదటి సారిగా కోదాడలో ఇండియన్ వెటరన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నాయక్ గోపయ్య విగ్రహాన్ని రహదారిపై ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ సైనిక అధికారులు, ప్రజాప్రతినిదులు పాల్గొంటారని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*నడిగూడెం, జూన్ 29 ప్రభాతవార్త*

గ్రామపంచాయితీల్లో పనిచేసే ఉద్యోగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. సమస్యల పరిష్కారంలో భాగంగా జూలై 6 నుండి గ్రామపంచాయితీ ఉద్యోగ కార్మికులు నిరవధిక సమ్మెను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు సమ్మె నోటీస్ కూడా ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిపారు. వేతనాలను పెంచాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఏళ్ల తరబడి సమస్యలు పరిష్కరించకపోవడంతో ఉద్యోగ, కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని కోరారు. జూలై 6 నుండి జరపతలపెట్టే నిరవధిక సమ్మెలో కార్మికులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

*నడిగూడెం, జూన్ 29 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో గురువారం తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకువజామున తలంటు స్నానాలను ఆచరించి ఆలయాల్లో చేపట్టిన పూజల్లో పాల్గొన్నారు. స్థానిక శ్రీ కోదండరామస్వామి, షిర్డి సాయిబాబా, ఆంజనేయస్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా తెల్లబెల్లి, రత్నవరం, శ్రీరంగాపురం, వేణుగోపాలపురం, సిరిపురం, కరివిరాల తదితర గ్రామా ల్లోని దేవాలయాల్లో తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. అభిషేకాలు, పూజల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. జాగరణ చేశారు. పేల పిండిని నైవేద్యంగా సమర్పించారు. తీర్ధప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## భాదిత కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్ధిక సహాయం అందజేత

*కోదాడ టౌన్, జూన్ 29 ప్రభాతవార్త*



పట్టణ పరిధిలోని శ్రీరంగాపురంకు చెందిన మల్లు పెద్దిరెడ్డి రెండుసార్లు వెన్నుపూస ఆపరేషన్ చేయించుకుని పలు అనారోగ్య సమస్యలతో భాదపడుతూ దిక్కుతోచని స్థితిలో అద్దె ఇంట్లో జీవితం గడుపుతున్న నిరుపేద కుటుంబానికి మానవతా దృక్పథంతో వారి అన న్నయ్య ఎస్‌టీవో మల్లు సైదిరెడ్డి వారి శాఖ ఉద్యోగులు, మిత్రుల నుండి సేకరించిన లక్ష రూపాయలను వారి నివాసంలో భాదిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర భంగా వారు మాట్లాడుతూ భాదిత కుటుంబాన్ని ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలన్నారు. పెద్దిరెడ్డి కుటుంబానికి భవిష్యత్‌లోనూ అండగా ఉండి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మల్లు వెంకటరెడ్డి, సైదిరెడ్డి, నర్సి రెడ్డి, జంగా వెంకటరెడ్డి, ఇరిగెల మోహన్‌రెడ్డి, కత్తి నాగిరెడ్డి, కృష్ణారెడ్డి, వీరారెడ్డి, జంగా సైదిరెడ్డి, మల్లు ప్రతాప్‌రెడ్డి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో బక్రీద్ వేడుకలు

*మునగాల, జూన్ 29 ప్రభాతవార్త*



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బక్రీద్ సందర్భంగా ముస్లింలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుక్రున్నారు. అనంతరం త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్‌ను గుర్తు చేస్తూ స్వార్ధాన్ని త్యజించాలన్నదే బక్రీద్ సందేశమని, ముస్లిం సోదరులు అన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లోని పేదలకు మాంసాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జాని, నాగుల్‌మీరా, దస్తగిరి, పాషా, గౌస్, సైదా, ఖాజా, జానిమియా, నాగుల్‌పాషా, అక్బర్, రంజాన్, రషీద్, మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## వైభవంగా తొలి ఏకాదశి ఉత్సవములు

*మేళ్ళచెరువు జూన్ 29 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ ్వరస్వామివారి ఆలయంలో, శ్రీవెంకటేశ్వరస్వామి, సాయిబాబా, దుర్గాదేవి, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయాల్లో, మండలంలోని అన్ని గ్రామాలలోగల దేవాలయాల్లో, పరిశ్రమ కాలనీలలో పలు దేవాలయాలలో గురువారం తొలి ఏకాదశి ఉత్స వాలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా 24 గంటల ఏకానామాలు, శ్రీసత్యనారాయణస్వామివారి వ్రతాలు, పంచామృతాభి షేకాలు, కుంకుమార్చనలు, హారతులు, భజనలు, గుడిసేవలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార ్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

**చౌటుప్పల్, జూన్ 29 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా గురువారం బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం ఈద్గాల వద్దకు ముస్లీం సోదరులు చేరుకుని సామూహికంగా ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. ప్రార్ధనల అనంతరం వివిధ పార్టీల నాయకులు ఈద్గా వద్దకు చేరుకుని ముస్లీం సోదరులకు బక్రీద్ సుభాకాంక్షలు తెలిపారు. ఈ క్యాక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి, పాల్వాయి శ్రవంతిరెడ్డి, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, నర్సింహా, ముస్లీం సోదరులు మహ్మద్ బాబా షరీఫ్, మహ్మద్ మీర్ అంజద్ అలీ, చోటేబాబా, ఖయ్యూం, రహీం తదితరులున్నారు.

## రైతులకు మెరుగైన సేవలు అందించడమే సహకార సంఘం లక్ష్యం : చింతల

**చౌటుప్పల్, జూన్ 29 ప్రభాతవార్త**



రైతులకు మెరుగైన సేవలు అందించడమే సహకార సంఘం లక్ష్యమని చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. ఎస్.లింగోటం గ్రామంలో ఎమ్మెల్యే సిడిపి నిధులు రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన సహకార సంఘ భవన ప్రహరిగోడ, నాబార్డు నిధులు రూ.40 లక్షలతో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణాలను గురువారం సర్పంచు ఆకుల సునిత శ్రీకాంత్, సహకార సంఘం వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తౌట వేణు, ఎంపిటిసి తడక పారిజాత, సిఇఓ ఎరుకల రమేష్, డైరెక్టర్లు బోరెం నర్సిరెడ్డి, గుండెబోయిన రూపమ్మ మల్లయ్య, కృష్ణ, వెంటకయ్య, శ్రీశైలం, సాయిలు, దుబ్బాక శశిధర్‌రెడ్డి, బాలరాజు, సూర, కోరమండల్ కంపెనీ ఎంఒ లక్ష్మన్, మండల రైతు కో-ఆర్డినేటర్ పర్వతాలు, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సింగిల్‌విండో చైర్మన్ చీరిక సంజీవరెడ్డి, నిరంజన్‌గౌడ్, గంగాధర్, ఢిల్లీ మాదరెడ్డి, యాదయ్య, ఆంజనేయులు, శంకరయ్య, పాండు, చందమల, రమేష్, వెంకటేశం, రఘునందన్‌రెడ్డి తదితరులున్నారు.

## వాహనాన్ని తప్పించబోయి బోల్తా పడిన ప్రైవేటు బస్సు

**తప్పిన పెను ప్రమాదం..**

**బీబీనగర్, జూన్ 29 ప్రభాతవార్త**



బీబీనగర్ పట్టణ కేంద్రంలో జాతీయ రహదారిపై వాహనాన్ని తప్పించబోయి ఓ ప్రైవేటు బస్సు బోల్తా పడింది. హైద్రాబాద్ నుంచి వరంగల్‌కు ప్రయాణిస్తున్న మార్నింగ్ స్టార్ ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేటు బస్సు ఎపి99 డబ్ల్యూ 2966 బీబీనగర్ మండల కేంద్రానికి చేరుకోగానే ఎదురుగా వెళ్తున్న వాహనాన్ని ఓవర్‌టేక్ చేస్తుండగా పక్కన ఉన్న సర్వీసు రోడ్డుపై బోల్తా పడింది. వాహనంలో ప్రయానిస్తున్న ప్రయాణికులకు చిన్నపాటి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బస్సు అద్దాలను పగులగొట్టి వెంటనే ప్రయాణికులను బయటకు దించారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సులో ప్రయానిస్తున్న ప్రయానికులు ఇతర వాహనాల్లో వారి గమ్య స్థానానికి పయనమయ్యారు.



# మట్టపల్లికి పోటెత్తిన భక్తులు

**మఠంపల్లి జూన్ 29 ప్రభాతవార్త**



తొలి ఏకాదశి సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మి నర్సింహస్వామి ఆలయానికి గురువారం భక్తులుపోటెత్తారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ఉదయాన్నే ఆలయానికి చేరుకొని కృష్ణానదిలో పవిత్ర స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పాలకవర్గం వారు క్యూలైన్ల ఏర్పాటు, దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తొలి ఏకాదశిని పురస్కరించుకొని ఆలయంలో ఉదయం ప్రాతః కాలార్చన, స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనలు అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తొలి ఏకాదశి ని పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పాలక వర్గం వారు ఆయనకు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్ కుమార్, మట్టపల్లిరావులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అర్చకులు ఆశీర్వచనాలను అందజేశారు. అనంతరం గ్రామంలో స్వామివారి గరుడ వాహనసేవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు కుమ్మరికుంట్ల వెంకటనారాయణ, గుండా కొండల రెడ్డి, చల్లా ప్రకాశ్, కామేశ్వరమ్మ, గోలి శ్రీనివాస్, తూమాటి శ్రీనివాసాచార్యులు, అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మట్టపల్లి దేవస్థాన అన్నదానమునకు రూ.లక్ష విరాళం

**మఠంపల్లి జూన్ 29 ప్రభాతవార్త**

తొలి ఏకాదశి సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అఖండ సినీ నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డి దంపతులు గురువారం స్వామివారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పాలకవర్గంవారు వారికి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు రవీందర్‌రెడ్డి దంపతులను శేష వస్త్రాలతో ఘనంగా సత్కరించి ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి తమ వంతుగా రూ.లక్ష విరాళాన్ని ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావుల కు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలక మండలి సభ్యులు కుమ్మరికుంట్ల వెంకటనారాయణ, గుండా కొండల్‌రెడ్డి, చల్లా ప్రకాశ్, ఏసిరెడ్డి కామేశ్వరమ్మ, గోలి శ్రీనివాస్, తూమాటి శ్రీనివాసాచార్యులు, దేవాలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా సుదర్శన్


**బీబీనగర్, జూన్ 29 ప్రభాతవార్త**



బీబీనగర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా వెంకిర్యాల గ్రామానికి చెందిన అరిగె సుదర్శన్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ ముదిరాజ్‌లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నర్సింహా, లక్కారం మాజీ సర్పంచు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పాశం సంజయ్‌బాబు, సత్యనారాయణ, సాదు విజయ్‌కుమార్, కుశంగల గణేష్, కనకబోయిన గోపాల్, ప్రేమ్ కుమార్, గంగాదారి శంకరయ్య, పెంటయ్య, నర్సింహా తదితరులున్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

**బీబీనగర్, జూన్ 29 ప్రభాతవార్త**



బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి పురస్కారించుకుని శ్రీశ్రీశ్రీ సదానంద యోగీశ్వరుల ఆధ్వర్యంలో 481వ శ్రీ శివరామ కోటి జయపయజ్ఞం గీత యజ్ఞం 35వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వమించారు. సర్పంచు కొర్ర సంతోష రమేష్ ఆధ్వర్యంలో నిర్వమించిన కార్యక్రమంలో ఉప సర్పంచు నాశబోయిన శ్రీనివాస్, చినాల వెంకటేశం, బిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఎరుకల సుమన్‌గౌడ్, మాజీ ఆలయ చైర్మన్ కలకొండ ప్రకాష్, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

**సంస్థాన్‌నారాయణపురం, జూన్ 29 ప్రభాతవార్త**



సంస్థాన్‌నారాయణపురం మండల వ్యాప్తంగా గురువారం బక్రీద్ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. జనగాం గ్రామంలోని ఈద్గా వద్ద ముస్లీం సోదరులు సామూహిక ప్రార్ధనలు చేశారు. దేశంలో శాంతి సామరస్యాలు వెల్లివిరిసాలని కోరుకున్నారు. ఈ వేడుకలకు ఎస్ఐ రాఘవేందర్, టి.పిసిసి జాయింట్ సెక్రటరీ మహ్మద్ రజాక్‌లు పాల్గొని ముస్లీం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో ఐఎన్‌టియుసి నియోజక వర్గ అధ్యక్షులు ఎస్‌కె.బడేసాబ్, మైనార్టీ సెల్ నాయకులు ఎండి. కాలేక్, కైసర్, మునీర్, ఎజాస్, ఉస్మాన్, కరీం, కాసీం, సలీం, ఫెరోజ్ తదితరులున్నారు.

## మైసయ్య మృతదేహానికి నివాళులర్పించిన నారబోయిన రవి

**మర్రిగూడ, జూన్ 29 ప్రభాతవార్త**

మునుగోడు మండల పరిధిలోని కొంపల్లి గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్త జీడిమెట్ల మైసయ్య అనారోగ్యంతో మరణించడంతో బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ వారి నివాసంలో మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అనంత స్వామి గౌడ్, చొల్లేడు ఎంపిటిసి వనం నిర్మల యాదయ్య, మండల సీనియర్ మక్కెన అప్పారావు, బిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బోయపర్తి సురేందర్, జీడిమెట్ల నరేష్, దొమ్మాటి కృష్ణ, జీడిమెట్ల వెంకటేష్, జీడిమెట్ల లింగస్వామి, రవిప్రసాద్, గణేష్, హరికృష్ణ, బోయపర్తి సైదులు, లింగస్వామి, భరత్, శిర్గమళ్ల కిషోర్, మండల బిఆర్‌ఎస్ యువ నాయకులు జంగిలి నాగరాజు, పట్టణ సీనియర్ బందారు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో గ్రూప్-4 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### - 5పరీక్ష కేంద్రాలు... 1296 మంది అభ్యర్థులు

*నేరేడుచర్లటౌన్ జూన్ 29 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూలై 1న నిర్వహించే గ్రూప్- 4 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసిల్దార్ వి.సరిత గురువారం తెలిపారు. నేరేడుచర్లలో 5 పరీక్ష కే ంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేరేడు చర్లలో గ్రూప్- 4 పరీక్షకు 1236మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 240మంది, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 264మంది, ప్రగతి ఇంగ్లీష్ మీడియంలో 240మంది, స్పందన జూనియర్ కళాశాలలో 312మంది, మండలంలోని సిటి సెంట్రల్‌స్కూల్‌లో 210మంది పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 10గంటల నుండి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30గంటల నుండి 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 8గంటల నుండి అభ్యర్థులనుపరీక్ష కేంద్రాలకు అనుమతిస్తామని, 9.45 గంటల తర్వాత పరీక్ష కేంద్రాలకు అనుమతించమని తెలిపారు. మధ్యా హ్నం 1.30గంటల నుండి పరీక్ష కేంద్రాలకు అనుమతిస్తామని, 2.25 గంటల తర్వాత పరీక్ష కేంద్రాలకు అనుమతించమని తెలిపారు. పరీక్ష నిర్వహణకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

## ఘనంగా బక్రీద్ ఉత్సవాలు

*మేళ్ళచెరువు జూన్ 29 ప్రభాతవార్త*

స్థానిక చర్చిలో, ఈద్గాలో, మండలంలోని అన్ని గ్రామాలలో గల చర్చిలో, ఈద్గాలలో గురువారం బక్రీద్ ఉత్స వాలు అత్యంత ఘనంగా జరిగాయి. ప్రార్థనలు, అన న్నప్రసాదవితరణలు, పలు కార్య క్రమాలు ముస్లిం సోదరు లంతా భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమాలలో షేక్ ఇమ్రాన్, అన్వర్, జానీ, మస్తాన్, దస్తగిరితోపాటు భారీ సంఖ్యలో ముస్లిం కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

## త్యాగాలకు ప్రతీక బక్రీద్

*హుజూర్‌నగర్ జూన్ 29 ప్రభాతవార్త*



త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని ముస్లిం మతపెద్ద ముఫ్తి మతపెద్ద ముఫ్తి మహ్మద్ గౌసుద్దీన్, ఎస్ఐ వెంకటరెడ్డిలు అన్నారు. గురవారం పట్టణం లోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఫ్తీ గౌసుద్దీన్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యత, సోదరభావాన్నిఅందరు అనుసరించాలని, శాంతి సహనంతో సమస్త మానవాళి సుభిక్షంగా ఉండాలని, త్యాగం, భక్తి, విశ్వా సానికి మానవులు ప్రతీకగా ఏర ్పడిందే బక్రీద్ పండుగ అని అన్నారు. అనం తరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎండి.అజీజ్‌పాషా, ఎస్‌కె. బాజీ ఉల్లా, అబ్దుల్ మజీద్, ఆస్మా నజీర్, ఎస్‌కె.మన్సూ ర్‌అలీ, సైదా మేస్త్రి, రసూల్, రజాక్ బాబా, లతీఫ్, జానీపాషా,మౌలాలి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

*దేవరకొండ,29జూన్,ప్రభాతవార్త:*



దేవరకొండ పట్టణంలో బక్రీద్ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు గురువారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక డిండి రోడ్డులో ఉన్న ఈద్గాలో పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొని సామూహిక ప్రార్థనలు నిర్వహించారు.ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపు కున్నారు. అనంతరం ముస్లిం మత గురువు మఫ్తిజావిద్ హుస్సేన్ బక్రీద్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో మహ్మద్ అబ్దుల్ హక్, మహ్మద్ రైస్, మహ్మద్ ఇలియాస్ పటేల్, ఫయాస్, ఖదీర్, అజీజ్, దస్తగిరి, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు





*నాంపల్లి, జూన్ 29 ప్రభాతవార్త*

మంమడలంలో తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. తొలి ఏకాదశి సందర్భంగా మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామ శివారులోని శ్రీశ్రీశ్రీ ధరణి రాయిని కొండ గుట్టపై గల మహిషా సురమర్ధిని దేవాలయంలో జాతర నిర్వహించారు. శివపార్వతులు సహజ సిద్దంగా వెలసిన పుణ్యస్థలం పుణ్యక్షేత్రంగా పురాణాలు చెబుతున్నాయి. ఈ సందర్బంగా ఆలయంలో వేకువజాము నుండే ఆలయ అర్చకులు, వేద పండితులు మంత్రోచ్చరణల మధ ్య ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు చేపట్టారు. అదే విధంగా మండల కేంద్రమైన నాంపల్లితో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో గురువారం తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. వేకువజామున తలంటుస్నానాలను ఆచరించి ఆలయాల్లో చేపట్టిన పూజల్లో పాల్గొన్నారు. అభిషేకాలు, పూజల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. జాగరణ చేశారు. పేల పిండిని నైవేద్యంగా సమర్పించారు. తీర్ధప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డెక్కన్ సిమెంట్స్ అధినేత బంగార్రాజు సంస్మరణ సభ

*పాలకవీడు, జూన్ 29 ప్రభాతవార్త*

డెక్కన్ సిమెంట్స్ అధినేత, వ్యవస్థాపకులు మంతెన బంగారు రాజు సంస్మరణ సభ గురువారం డెక్కన్ సిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆవరణలో ఏర్పాటు చేశారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 1939లో మండల పరిధిలోని రావిపహాడ్, మహంకాళిగూడెం గ్రామాల మధ్య ఉన్న కృష్ణా నది పరివాహక ప్రాంతంలో డెక్కన్ సిమెంట్స్ పరిశ్రమను స్థాపించి 1979 నుండి నేటి వరకు అంచెలంచెలుగా పరిశ్రమను అభివృద్ధిపరచి తద్వారా నిరంతరం చుట్టుపక్కల గ్రామాల స్వరూపాలను మార్చిన దార్శనికుడు అని పలువురు వక్తలు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం ప్రాంత సమీపంలో ఒక మారుమూల పల్లెటూరు పెద్దకాపవరం గ్రామంలో పుట్టిన ఆయన మొక్కవోని ధైర్యంతో సాంకేతిక నైపుణ్యంను సాధించి పరిశ్రమలు దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయనే దృడసంకల్పంతో ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి డెక్కన్ సిమెంట్స్ పరిశ్రమను స్థాపించారన్నారు.



ఆయన అకాల మృతితో ఎంతో మంది కార్మికులు, సిబ్బంది జీవితాల్లో చీకట్లు అలుముకున్నాయన్నారు. ఆయన మృతి భాదాకరమని, ఆయన మృతి తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 3 వేల మంది సమీప గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, కార్మికులు, సిబ్బంది కలిసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ పర్వదిన వేడుకలు

*నిడమనూరు, జూన్ 29 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన నిడమనూరు, చుట్టుపక్కల గ్రామాల్లో బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లింలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. ఒకరి కొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. భక్తి, త్యాగం, కరుణలకు బక్రీద్ ప్రతీకగా పేర్కొన్నారు. సమాజహితాన్ని కోరుకునే పర్వదినం బక్రీద్. ఈ మాసం ప్రారంభంలోనే ముస్లింలు భక్తి ప్రపత్తులతో హజ్ తీర్థయాత్రకు బయలుదేరుతారు. సౌదీ అరేబియాలోని మక్కా నగరానికి చేరుకుని ప్రార్థనలు చేపడతారు. త్యాగనిరతితో పాటు స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవతను వెదజల్లడమే బక్రీద్ పండుగ పరమార్థంగా పేర్కొంటున్నారు. ముస్లింల సంప్రదాయం ప్రకారం బక్రీద్ పండుగను నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉన్నం చిన్న వీరయ్య, ముప్పారం చెరువు చైర్మన్



కోట్ల సైదులు, మాజీ కోఆప్షన్ సభ్యులు చోటే యాకూబ్, బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి నల్లబోతు వెంకటేశ్వర్లు, గఫూర్, అబ్బాస్, రహీం, మెరుగు మధు, కావేటి రాము, లక్ష్మణ్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## సాయి చందుకు ఘన నివాళులు

*నిడమనూరు, జూన్ 29 ప్రభాతవార్త*



తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, ప్రముఖ గాయకుడు సాయిచంద్ ఆకస్మిక మృతి ఎంతో భాదాకరమని మండల పరిధిలోని ఎర్రబెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గురువారం సాయిచంద్ మృతి పట్ల నివాళులు అర్పించారు. సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటి సత్యపాల్, రామలింగయ్య, ఉద్యమ నాయకుడు పెద్దమాము మధు, ముడి సంపత్, ఉపేందర్, నాగరాజు, జానయ్య, పుల్లయ్య, లింగస్వామి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

*కనగల్, జూన్ 29 ప్రభాతవార్త*



రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బూత్ స్థాయిలో పార్టీలో బలోపేతానికి ప్రణా ళిక ఏర్పాటు చేయడం జరిగిందని బిజెపి మండల విస్తారక్ నంద గిరీష్ పేర్కొ న్నారు. గురువారం మండల కేంద్రంలోని బిజెపి కార్యా లయంలో శక్తి కేంద్రం ఇంచార్జిల సమా వేశం నిర్వహించారు. కర్ణాటక నుండి కనగల్ మండల ఇంచార్జి విస్తారక్‌గా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నేటి నుండి ప్రతి గ్రామంలో ప్రతి బూత్‌లో పర్యవేక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పులకరం భిక్షం, జిల్లా చేనేత కన్వీనర్ తిరందాసు కనకయ్య, ప్రధాన కార్యదర్శి గోన ప్రవీణ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు కాడింగు ముత్యం, మండల కార్యదర్శి బైరగొని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పాల కేంద్రం చైర్‌పర్సన్‌గా మాయిని కవిత

*చిట్యాల రూరల్, జూన్ 29 ప్రభాతవార్త*



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని నల్లగొండ – రంగారెడ్డి పాల ఉత ్పత్తిదారరుల సహాయక సహకార యూనియన్ మదర్ డెయిరీలో ఖాళీ అయిన రెండు డైరెక్టర్ స్థానాలకు నూతనంగా ఇద్దరు ఎన్నికయ్యారు. గురువారం జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ మద్దతుదారులు రత్నం అండాలు దశరథ, గోపగోని కవిత కృష్ణయ్యలు మాత్రమే నామినేషన్లు వేయగా ఆయా డైరెక్టర్ స్తానాలకు వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం జరిగిన సంఘం చైర్‌పర్సన్ ఎన్నికల్లో ఆ సంఘం డైరెక్టర్లు మాయిని కవిత ఈశ్వరయ్యను చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పాడి రైతులకు ప్రతి ఒక ్కరికీ అందే విధంగా కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఆమెను పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు శాలువాతో సత ్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మారగోని శివశంకర్‌గౌడ్, మాజీ సింగిల్‌విండో చైర్మన్ రాచకొండ కిష్టయ్య, మాజీ ఎంపిటిసి కొయగూర నర్సింహ, దేవాలయ కమిటీ చైర్మన్ చెరుకు మధుసూదన్‌గౌడ్, ఆర్ఎస్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు భీమిడి చిన్న వెంకటరెడ్డి, వార్డు సభ్యులు గోపగోపి నర్సింహ, బుస్సు లింగస్వామి, కోఆప్షన్ సభ్యులు బుస్సు భిక్షపతి, నాయకులు బత్తుల సత్తయ్యగౌడ్, అంతటి సత్తయ్య, బొడిగె రవీంద్, గోపగోని లింగస్వామి, బొడిగే ప్రభాకర్, బొడిగె సాయికుమార్‌గౌడ్, నమ్మోల అనిల్‌గౌడ్, రత్నం నాగరాజు, పంతంగి ప్రణయ్, నమ్మోల క్రాంతి, పైళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ పర్వదినం

*చిట్యాల రూరల్, జూన్ 29 ప్రభాతవార్త*



బక్రీద్ పర్వదినాన్ని చిట్యాల మండలంలోని ముస్లింలు అత్యంత ఘనంగా భక్తిశ్రద ్ధలతో గురువారం ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఉదయమే నూతన వస్త్రాలు ధరించి మసీదు, ఈద్గాల వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ప్రవక్త మార్గము అనుసరనీయమని, పండుగ విశిష్టతను ఆధ్యాత్మిక ప్రవచనాలతో మత పెద్దలు భోధించారు. గ్రామాల్లోని ముస్లిం సోదరులంతా ఈద్గా, మసీదుల వద్దకు ఒకేసారి చేరుకోవడంతో అక్కడ పండుగ వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా ఒకరికొకరు ఆలిం గనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాగా గుండ్రాం పల్లి గ్రామంలో మండల కోఆప్షన్ సభ్యులు షేక్ మోసీన్, మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడు బొడిగి బక్కశెట్టి, పంతంగి వెంకటేశంలు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. పెద్దకాపర్తి గ్రామంలో ఈదా ్గ వద్ద డిసిసి నాయకులు, మాజీ సర్పంచ్ కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, కామినేని దుర్గాప్రసాద్‌లు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఆ తరువాత ముస్లింలకు ఇళ్లకు వెళ్లి మాంసాహార వంటకాలతో విందు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ అధ్యక్షులు మహ్మద్ జహంగీర్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ వాజిద్, గాలిబ్, యూసుఫ్, హన్నూ, ఉస్మాన్, మహ్మద్ ఖలీల్‌గౌస్, జమీల్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే సబ్బండ వర్గాల సంక్షేమం సాధ్యం

*చిట్యాల రూరల్, జూన్ 29 ప్రభాతవార్త*



రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమం బిజెపితోనే సాధ్యమని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఎలికట్టె గ్రామంలో మహాజన సంపర్ ్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి కార్యక్రమాని ఆన చేపట్టారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిధులుగా హాజరై ప్రధానిగా నరేంద్ర మోదీ 9 ఏళ్ల కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున ్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి అందజేస్తూ ప్రజలకు వివరించారు. తొమ్మిదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత ్వం ప్రజలను మోసం చేయడం తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత ్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందనా ంనరు. ఈ కార్యక్రమంలో మండల రూరల్ అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహగౌడ్, బూత్ కమిటీ అధ్యక్షులు గుడిపాటి సందీప్, లింగస్వామి, నకిరేకల్ ఎస్సీ మోర్చా కన్వీనర్ కోరబోయిఇన లింగస్వామి, నాయకులు గంజి గోవర్ధన్, రావుల వెంకన్న, ఈదుల పవన్, శ్రీనివాస్, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సాయిచంద్ర మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

*చిట్యాల, జూన్ 29 ప్రభాతవార్త*

ప్రజా కళాకారుడు, ప్రజా గాయకుడు సాయిచంద్ అకాల మరణంపై ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు జిట్ట నగేష్, తీవ్ర సంతాపం తెలియజేశారు. తెలంగాణ ఉద్యమంలో తన ఆట, మాట, పాటలతో ప్రజలను ఉర్రూతలూగించి, చైతన్యం రగిలించిన సాయిచంద్ మృతి కళారంగానికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ ప్రస్థానంలో వారు పాడిన పాటలు ప్రజల నాలుకలలో చిరస్థాయిగా నిలుస్తాయని కొనియాడారు.

# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన వివిధ పార్టీల నాయకులు

*చిట్యాల, జూన్ 29 ప్రభాతవార్త*

ముస్లింలకు బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద పలు పార్టీల నాయకులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐ రవి, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, సిపిఎం జిల్లా నాయకులు జిట్టా నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్, లారీ అసోసియేషన్ అధ్యక్షుడు జగిని భిక్షంరెడ్డి తదితరులు ఉన్నారు.



# సాయి చందుకు ఘన నివాళులు

*చిట్యాల, జూన్ 29 ప్రభాతవార్త*



తెలంగాణ ఉద్యమకారులడు, రాష్ట్ర గిడ్డంగులు సంస్థ చైర్మన్, ప్రముఖ గాయకుడు సాయిచంద్‌కు నివాళులు అర్పించారు. సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ, రూపని రామచంద్రం, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, కొసనం అశోక్, జిట్ట భిక్షం, జిట్ట శేఖర్, బుగ్గ రాములు, ఎస్‌కె అక్రమ్, కొండకొంది వెంకటరెడ్డి, పాల భిక్షం, సల్ల రాజు, అల్లే శ్రీహరి, నూనె శ్రీకాంత్, గాలి ఆంజనేయులు, బెల్లం ప్రవీణ్, ఎల్లంల వీరయ్య, కడారి దేవేందర్, మైనంపాటి భాస్కర్‌రెడ్డి, మైల పవన్ పాల్గొన్నారు.

# ఘనంగా నేతి విద్యాసాగర్ జన్మదిన వేడుకలు

*చిట్యాల, జూన్ 29 ప్రభాతవార్త*



తెలంగాణ శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ 69వ జన్మదిన వేడుకలను చిట్యాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు శేపూరి మధుసూదన్ ఆధ్వర్య ంలో కనకదుర్గ సెంటర్‌లో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నాల రాంబాబు, ఇటుకల రాకేష్, మీసాల అశోక్, ఆదిమల్ల నవీన్, సాగర్ల వెంకటేష్, కన్నబోయిన శ్రీను, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదని తెలిసి.... అండగా నిలిచి

*చిట్యాల రూరల్, జూన్ 29 ప్రభాతవార్త*



తోటి మిత్రుడు ఆపదలో ఉన్నాడని తెలుసుకుని బాల్య స్నేహితులు అండగా నిలిచారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన బెలిజ అరుణ్‌కుమార్ సతీమణి బెలిజ మమత ఇటీవల మృతి చెందారు. మి త్రుడు అరుణ్ ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 2003-04 పదవ తరగతి చదివిన తన తోటి మిత్రులు అందరూ కలిసి సేకరించిన రూ. 50 వేలు నగదును ఆయన కుమార్తె పేరిట పోస్టు తపాలా శాఖలో ఫిక్స్‌డ్ చేశారు. ఈ డిపాజిట్ పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం పాకాల లింగస్వామి, ఉయ్యాల లింగస్వామి, గంగాపురం రాము, రాచమళ్ల శ్రీనివాస్, కొయ్యాడి సత్యనారాయణ, సాగర్ల వెంకన్న, బైరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## త్యాగాలకు ప్రతీక బక్రీద్

*గుండాల ప్రభాతవార్త:*



సమిష్టి ప్రయోజనం కోసం వ్యక్తిగత స్వార్థాన్ని విడిచి త్యాగాలకు సిద్ధపడ్డప్పుడే సమాజ హితం జరుగుతుందని, త్యాగాలకు ప్రతీక బక్రీద్ జిల్లా ఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ అన్నారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా ప్రజలకు వారు శుభాకాంక్షలు తెలియజేవారు. బక్రీద్ పండుగ భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తుందని వారు అన్నారు. సకల మత విశ్వాసాలను సాంప్రదాయాలను గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన కొనసాగుతుందని చెప్పారు. సర్వమత సౌభ్రాతృత్వం, అన్ని వర్గాల ప్రజలు శాంతియుతంగా జీవించే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర పాలన ఉందని తెలిపారు. మైనార్టీ అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తుందని వివరించారు. అలాగే అనంతరం గ్రామంలో జరిగిన బక్రీద్ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బీర్ల ఐలయ్య పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆరుట్ల కమలాదేవీ రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ద్వారా చేతికర్రల పంపిణీ

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*



ములకలపల్లి ఎంపీటీసీ పరిధిలో ములకలపల్లి గ్రామపంచాయతీ జేతిరామ్ తండా గ్రామపంచాయతీ, రాంపురం గ్రామపంచాయతీ, సంఘ తండాలో ఆరుట్ల కమలాదేవీ రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ద్వారా పేద వృద్ధులకు చేతి కర్రలను ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ములకలపల్లి సర్పంచ్ మల్లప్ప మాట్లాడుతూ .. గతంలో రామచంద్రారెడ్డి రాజాకరులతో పోరాటం చేసే దొరల నుండి భూమిని పేదలకు పంచిన ఘనత గలదని దాని వారసత్వాన్ని కాపాడుకుంటూ ఆ ఫౌండేషన్ ద్వారా తన మనుమరాలు మమత సహాయంతో ములకలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో చేతి కర్రలను ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ములకలపల్లి ప్రతిభరాజేష్‌నాయక్, రాంపూర్ తండా ఎస్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ పట్టు నాయక్, గ్రామ కారోబార్ శ్రీశైలం, జేతిరామ్ తండా కారోబార బాలాజీ రాంపురం, తండా కారోబార్ గోవింద్, వృద్ధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శ్రీసాయిసచ్ఛరిత్ర పారాయణ మహాయజ్ఞం

*కోరుట్ల, ప్రభాతవార్త*

గురుపౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని రెండవ షిర్డీ గా ప్రసిద్ధి చెందిన శ్రీసాయిబాబా ఆలయంలో గురువారం నుండి జూలై 6వ తేది వరకు నిర్వహించే శ్రీసాయిసచ్ఛరిత్ర పారాయణం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సాయి మూలవిరాట్టుకు, ఉత్స వ మూర్తులకు పంచామృతాభిషేకాలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ సంద ర్భంగా అర్చకులు మాట్లాడుతూ సోమవారం గురుపౌర్ణమి సందర్భంగా ఆలయంలో భక్తులచే సామూహిక లలిత సహస్రనామస్తోత్ర పారాయణం, విష్ణు సహస్రనామసో త్ర పారాయణం నిర్వహించబడుతుందని, ఇట్టి పారాయణంలో 54మందికిమాత్రమే అవకాశం ఉంటుందన్నారు. సుమారు 60మందికి పైగా పారాయణంలో పాల్గొనగా వారికి ఆలయ పక్షాన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో ఆలయ అధ్యక్షుడు చిదురాల భూమయ్య, ఆలయ నిర్వాహకులు, అర్చకులు రమేష్‌శర్మ, వినయ్‌శర్మ, కిరణ్‌శర్మ, జగదీశ్వర్‌లతో పాటూ భక్తులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

*వలిగొండ ప్రభాతవార్త:*



మహ్మద్ ఇబ్రహీం అతని కుమారుడు ఇస్మాయిల్ త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగను ముస్లీంలు నిర్వహించుకుంటారు. ఇస్లాం క్యాలండర్‌లోని బక్రీద్ మాసంలో 11వ రోజున పండుగను జరుపుకుంటారు. ఈ పండుగను ఈద్ ఉల్ జుహ అని కూడా అంటారు.

**-(కుర్బాని)జంతు బలి తప్పనిసరి**

పూర్తి కుల కథనం ప్రకారం మహ్మద్ ఇబ్రహీం అల్లా ప్రియమైన భక్తుడు, ఒకరోజు అల్లా ఇబ్రహీం కల్లోకి వచ్చి నీ కుమారుడైన ఇస్మాయిల్‌ను బలి ఇవ్వాలని చెప్పగా అల్లా ఆజ్ఞ అని తన కుమారున్ని లి ఇవ్వడానికి ఇస్మాయిల్ మెడపై కత్తి పెట్టి కల్లు మూసుకుని బలి ఇవ్వడానికి సిద్ధంగా ఉండగా అతని త్యాగాన్ని మెచ్చిన అల్లా ఇస్మాయిల్ స్థలంలో గొర్రె జంతువును ఉంచాడు. అందుకే ముస్లీంలు బక్రీద్ పండుగ రోజు జంతువులను బలి ఇచ్చి పేదవారికి పంచి పెట్టడం జరిగింది. జంతు బలి మస్లింలు కుర్బాని అంటారు.

**-ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు:**



ముస్లింలు ఊరిబయట మైదానంలోని ఈద్‌గా వద్ద ప్రత్యేక పూజలు(నమాజ్)ను నిర్వహించారు. ఈ సందర్భంగా మోల్‌సాబ్ బక్రీద్‌ను ఉద్దేశించి ఉపోద్ఘాతం చేయడం జరిగింది. పట్టణంలో వలిగొండ ఖీలా ప్రక్కన ఉన్న ఈద్గా వవద్దకు భారీ ఎత్తున ముస్లింలు చేరొకుని ప్రార్ధన అనంతరం ప్రనతి ఒక్కరికి అలింగనం చేసుకొని ఈద్ మూ బారక్ తెలియజేయడం జరిగింది.

**-ప్రత్యేక బందోబస్తు:**

ఈద్గా వద్ద ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ తమ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించడం జరిగింది.

## గుండాల మండలంలో పర్యటించిన బీర్ల ఐలయ్య

*గుండాల ప్రభాతవార్త:*



మండలంలోని సీతారాంపురం, తుర్కలషాపురం, గుండాల గ్రామాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య పర్యటించారు. వివిధ కారణాలతో బాధపడుతున్న కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మచ్చ సోమిరెడ్డి రేకులు గాలికి ఎగిరిపోవడం వల బీర్ల ఐలయ్య ఆర్ధిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరసరపుయాదగిరి గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలూరు రాంరెడ్డ, సింగిల్ విండో చైర్మన్ లింగాల బిక్షం, నాయకులు కెమిడి రవికుమార్, కొర్న నరేష్, పొన్నగాని రాయణం, జోగు శ్రీశైలం, కాలి వెంకన్న, డాక్టర్ వెంకన్న,ర అన్నేపర్తి యాదగిరి, గూడెంపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతి విద్యాసాగర్ జన్మదిన వేడుకలు

*కట్టంగూర్, జూన్ 29 ప్రభాతవార్త*




రాష్ట్ర శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ జన్మదిన వేడుకలను గురువారం కట్టంగూర్ మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రజా సేవకుడు నేతి విద్యాసాగర్ అని నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేశాడన్నారు. ఈసందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు, నేతి అభిమానులు హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది, మండల గౌరవసలహాదారు డాక్టర్ శేరి ఛత్రపతి, స్థానిక సర్పంచి చెనగోని సతీష్, నర్సింగ్ దుర్గయ్యగౌడ్, పోగుల నర్సింహ, నర్సింగ్ నర్సింహ, నిమ్మల యాదయ్య, కోల అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి పర్వదినం

*డిండి, జూన్ 29 ప్రభాతవార్త*



డిండి మండలకేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో గురువారం తొలి ఏకాదశి పండగును ఘనంగా జరుపుకున్నారు. ఆషాడమాసంలో వచ్చే మొదటి పండుగ అని, దీనిని శయన ఏకాదశిగా అని కూడా పిలుస్తుంటారు. పలు చోట్ల ఆలయాలకు తెల్లవారుజాము నుంచే స్థానిక భక్తులు పోటేత్తారు. భక్తిశ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల తాకిడితో ఆలయాలు కిక్కిరిసిపోయాయి. భక్తులకు ఎలాంటి అసౌకార్యలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

*డిండి, జూన్ 29 ప్రభాతవార్త*



మండలవ్యాప్తంగా బక్రీద్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. త్యాగాల ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్ అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలు దానం చేశారు. అదేవిధంగా కబరుస్తాన్‌లో చనిపోయిన బంధుమిత్రుల సమాధులపై పూలు వేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్న మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హయాంలోనే ముస్లింలకు అన్నివిధాలుగా మేలు జరిగిందన్నారు. సిఎం కెసిఆర్ ప్రభుత్వం ముస్లింలకు చేదోడు వాదోడుగా ఉంటూ వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నాడన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా 224 దేశాలలో లయన్స్‌క్లబ్ సేవలు

## - లయన్స్‌క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ ప్రభాకర్‌రెడ్డి

*నేరేడుచర్లటౌన్ జూన్ 29 ప్రభాతవార్త*

ప్రపంచవ్యాప్తంగా 224 దేశాలలో 46వేల క్లబ్‌లతో లయన్స్‌క్లబ్ సేవలందిస్తుందని లయన్స్ క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ యారాల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆయన గురువారం నేరేడు చర్లలోని ఎస్‌ఆర్ ఫ్రైడ్ ఫంక్షన్‌హాల్‌లో లయన్స్‌క్లబ్ 23వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో మాజీ గవర్నర్ యానాల మోహన్ రెడ్డితో పాల్గొని మా ట్లాడుతూ ప్రపంచ వ్యాప్త ంగా అన్ని వర్గాల వారి అభివృద్ధికోసం విశిష్ట సేవలందిస్తూ సేవా కార్యక్రమాలలో లయన్స్‌క్లబ్ ముందుందన్నారు. సేవా కార్యక్రమాలు లక్ష్యంగా పని చేస్తుందన్నారు. నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ విశేషమైనసేవలందిస్తూ ఉత్తమ క్లబ్‌గా గుర్తింపు పొందిందని కొని యాడారు. గతంలో లయన్స్‌క్లబ్ సభ్యత్వాలు తీసుకోవాలంటే వెనుకంజ వేసేవారని కానీ నేడు క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా సభ్యత్వాలు తీసుకుంటున్నారని తెలిపారు. మొదట నూతనంగా ఎన్నికైన చల్లా ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జిలకర రామ స్వామి, కోశాధికారి లింగనబోయిన రామకృష్ణలతో పాటు డైరెక్టర్లను నూతనంగా సభ్యత్వాలు తీసుకున్నవారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ప్రముఖ పారిశ్రామికవేత్త రావులపల్లి ప్రసాద్ కుటుంబ సభ్యులు అవంతి పురంలోని అంధ పాఠశాలకు రూ.50వేల విలువైన సరుకులను విరాళంగా ఇవ్వగా అందజేశారు. నిరుపేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సమావేశంలో లయన్స్‌క్లబ్ రీజనల్ చైర్మన్ మాశెట్టి శ్రీనివాస్, ఇన్‌స్టాలేషన్ చైర్మన్ పాశం రవీందర్‌రెడ్డి, జిల్లా జాయింట్ ట్రెజరరీ జిల్లా దశరథ, జిల్లా చైర్‌పర్సన్ బట్టు మధు, మాస్టర్ ఆఫ్ సర్మనిసుందరి నాగయ్య, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, ఛార్ ట్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, మాజీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, కందిబండ శ్రీనివాసరావు, సుంకర క్రాంతికుమార్, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, సభ్యులు సూరిబాబు, భువనగిరి అంజయ్య, గుండా సత్యనారాయణ, కట్ట శ్రీనివాసరెడ్డి, నాగేశ్వర రావు తది తరులు పాల్గొన్నారు.





# త్యాగాలకు ప్రతీక బక్రీద్

*హుజూర్‌నగర్ జూన్ 29 ప్రభాతవార్త*



త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని ముస్లిం మతపెద్ద ముఫ్తి మతపెద్ద ముఫ్తి మహ్మద్ గౌసుద్దీన్, ఎస్ఐ వెంకటరెడ్డిలు అన్నారు. గురవారం పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ముఫ్తీ గౌసుద్దీన్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యత, సోదరభావాన్నిఅందరు అనుసరించాలని, శాంతి సహనంతో సమస్త మానవాళి సుభిక్షంగా ఉండాలని, త్యాగం, భక్తి, విశ్వాసానికి మానవులు ప్రతీకగా ఏర ్పడిందే బక్రీద్ పండుగ అని అన్నారు. అనం తరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ బక్రీద్ శుభా కాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎండి.అజీజ్‌పాషా, ఎస్‌కె. బాజీ ఉల్లా, అబ్దుల్ మజీద్, ఆస్మా నజీర్, ఎస్‌కె.మన్సూర్‌అలీ, సైదా మేస్త్రి, రసూల్, రజాక్ బాబా, లతీఫ్, జానీపాషా,మౌలాలి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తొలి ఏకాదశి, బక్రీద్ పర్వదిన వేడుకలు

*హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 29 ప్రభాతవార్త*

మండలంలోని వేపలసింగారం మిట్టగూడెం గ్రామపంచాయితీ పరిధిలో బక్రీద్ పర్వదినం సందర్భంగా శాసన సభ్యుడు శానంపూడి సైదిరెడ్డి ఈద్గా వద్ద ప్రార్ధనల్లో పాల్గొన్నారు. తదనంతరం ఈద్గా వద్ద స్టేజి నిర్మాణానికి శంకుస్థాపన చేసి ముస్లిం కబరస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నాయకత ్వం లోనే తెలంగాణ సమాజంలో అసలైన సెక్యులరిజం వర్ధిల్లు తుందని, రెండు మతాల పర్వదినాలు ఒకేరోజు రావడం చాలా సంతోష మని, ప్రజలందరు కలిసి మెలిసి పర్వదినాలను ఆనందంగా జరుపుకున్నారని అన్నారు. తెలంగాణలో ఎల్లపుడు గంగ, జమున తహసిబ్ వికసిస్తుందని తెలియజేస్తూ ఈ సందర్భంగా ప్రజలందరికీ తొలి ఏకాదశి, బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ముడెం గోపిరెడ్డి, గ్రామసర ్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి, పిఏసి ఎస్ చైర్మన్ రాధాకృష్ణమూర్తి, బిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, దేవాలయ చైర్మన్ వెంకటరెడ్డి, వీరారెడ్డి, ముస్లిం సోదరులు షేక్ మీరా సాహెబ్, షేక్ బాబు, షేక్ హబీబ్ మౌలానా, షేక్ సైదా, షేక్ రహీం, షేక్ ఇస్మాయిల్, షేక్ మౌలాలి, షేక్ ఖాదర్, షేక్ మౌలాలి, షేక్ అలీ, ప్రజా ప్రతి నిధులు, నాయకులు, కార ్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సంప్రదాయసిద్దంగా బక్రీద్

*నేరేడుచర్లటౌన్ జూన్ 29 ప్రభాతవార్త*



బ క్రీద్ పండుగను నేరేడుచర్లలో ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో సాం ప్రదాయసిద్ధంగా జరుపుకున్నారు. నేరేడుచర్లలోని పరిసర ప్రాంతాల ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి స్థానిక మిర్యాలగూడ రోడ్డులోని ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక నమాజ్ చేశారు. అనంతరం ఒకరికొకరు బ క్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ముస్లింకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిత్రులకు విందు భోజనాన్ని ఇచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ నవీన్‌కుమార్ శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

# మిషన్ భగీరధ నీళ్లు అందేది ఎన్నడో..

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 29 ప్రభాతవార్త*



ప్రజలకు మిషన్ భగీరధ నీళ్లు అందేది ఎన్నడు అని జాతీయ మహిళ సమాఖ్య జిల్లా కార ్యదర్శి దేవరం మల్లీశ్వరిఅన్నారు. గురువారం మిషన్ భగీరధ నీళ్లు రావడం లేదంటూ మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాల్టీపరిధిలోని అన్ని ప్రాంతాలకు మిషన్ భగీరధ నీళ్లు రావడం లేదన్నారు. నీళ్లు వచ్చినా అవి ఎప్పుడు వస్తాయో..ఎంత సేపు వస్తాయో తెలియని పరిస్థితి ఉందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరికీ మిషన్ భగీరధ నీళ్లు అందుబాటులోకి వచి ్చనట్లు ప్రకటనలు చూస్తే నవ్వువస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్ని ప్రాంతాలకు మిషన్ భగీరధ నీళ్లను అందుబాటులోకి తేవాలన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో మిషన్ భగీరధ పైపుల ద్వారా మురుగునీరు వస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్య నాయకురాలు పశ్య పిచ్చమ్మ, దేవరం ఆదిలక్ష్మి, దేవరం వనిత, లక్ష్మి, చిన్నగాని మౌనిక, దేవరం సుజిత, చిన్నగాని కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో తొలి ఏకాదశి

*నేరేడుచర్లటౌన్ (రూరల్) జూన్ 29 ప్రభాతవార్త*

నేరేడుచర్ల పట్టణం, మండలంలో తొలి ఏకాదశి పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయసిద్ధంగా జరుపుకున్నారు. ఏకాదశి సందర్భంగా ఆలయాలను ఆలయ కమిటిలు ముస్తాబు చేశారు. నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వే శ్వరాలయంలో ఆలయపూజారి ఉగ్రదండి శివప్రసాదశర్మ, సోమప్ప దేవాలయంలో ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి, దిర్శించర్లలోని శివాలయంలో ఆలయపూజారి అన్నంబొట్ల ఫణికుమారశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, మహన్యాసపూర్వక రుద్రాభిషేకాలు, పూలమాలలతో అలంకరణ, బిల్వార్చన, నీరాజనమంత్రపుష్పాలు, తీర్ధ ప్రసాద వితరణ చేయగా భక్తులు వేకువజాముననే పుణ్యస్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరించి ఆలయాలను దర్శించుకున్నారు. తెలుగు పండుగలలో తొలిపండుగ ఏకాదశి కావడంతో అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రత్యేకంగా పేలాల పిండి తయారు చేసుకొని గృహాలలో ప్రసాదంగా స్వీకరించారు. పలువురు భక్తులు ఉపవాసదీక్షలను పాటించారు. ఆయా ఆలయ కమిటీలు భక్తులకు కావలసిన ఏర్పాట్లనుపర్యవేక్షించారు.



# వైభవంగా తొలి ఏకాదశి

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 29 ప్రభాతవార్త*



స్థానిక షిర్డీ సాయిమందిరంలో హిందు సాంప్రదాయంలో అత్యంత ప్రాముఖ్యత ఉన్న తొలి ఏకాదశి పండుగ సందర్భంగా గురువారం అర్చకులు సతీష్‌శర్మ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించి తొలి ఏకాదశి విశిష్టతనుభక్తులకు తెలిపారు. ఈ సందర్భంగా బాబా మందిరంలో ప్రాతః కాల సమయంలో హారతి, అలంకరణ, విశేష పూజ మంత్రపుష్ప నీరాజనం, తదుపరి మహిళ భక్తులచే విష్ణు సహస్రనామ పారాయణం పఠించారు. తదుపరి మ ధ్యాహ్న హారతి, తీర్థప్రసాదములు, అన్నప్రసాదములు స్వీక రించారు. ఈ కార్య క్రమంలో త్రిపురమళ్ల అంజయ్య,సెక్రటరీ ఓరుగంటి నాగేశ్వర రావు, ట్రెజరర్ తొడుపునూరి శేఖర్, త్రిపురమళ్ల నాగలక్ష్మి, ఓరు గంటి రాజ్యలక్ష్మి, తొడుపునూరి విజయలక్ష్మి, కళ్యాణి, వంకాయల పద్మ, లక్ష్మి, ఆత్కూరి సీత, పూరె వసంత, వంకాయల లక్ష్మి, గుండా ఝూనీ ్స, మాశెట్టి పద్మ, శ్రీలక్ష్మి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# త్యాగం దాన గుణానికి ప్రతీక బక్రీద్

## -శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి

*మిర్యాలగూడ క్రైం, జూన్ 29 ప్రభాతవార్త*

త్యాగం దాన గుణాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు అన్నారు. గురువారం బక్రీద్ పండుగ పురస్కరించుకొని మస్జీద్ కమిటి అధ్యక్షులు పాషా ఇంటికి వెళ్లిన వారు అయనకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ దానగుణం, సహాయం త్యాగం వంటి సుగుణాలను ప్రతిబింబింపజేస్తుందని పేర్కొన్నారు. అనంతరం పాషా బాయి ఫాండేషన్ తరుపున విద్యార్థులకు జ్యూట్ బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కో-అప్షన్ మెంబర్





మోసిన్‌అలీ, మాజీద్, సలీం, ఇలియాస్, రియాజ్, మస్జీద్ కమిటి బాబా, కుర్బాన్‌అలీ, సర్వర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిని అడ్డుకున్న కాంగ్రెస్ నేతలు

*భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*

భువనగిరి నియోజకవర్గం భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో తుమ్మలచెరువు నుండి గుట్టుచప్పుడు కాకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిని పిల్లాయిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకున్నారు. వెంటనే పోచంపల్లి తహసిల్దార్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. బక్రీద్ పండుగ సందర్భంగా సెలవులో ఉండడంతో తరువాత వచ్చు తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకుంటానని తహసిల్దార్ హామీ ఇచ్చారని తెలిపారు. గ్రామపంచాయతీకి, స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులు





ఎవరికి తెలియకుండా యద్దేశ్చగా చెరువు నుండి మట్టిని తరలించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు మట్టిని ఎవరు ఎక్కడికి తరలిస్తున్నారని పూర్తి సమాచారం తెలవాలని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. అక్రమంగా మట్టి తరలిస్తున్న వారి వెనుక ఎవరున్నారు ఎందుకు ఇంత యద్దేశ్చగా చెరువు నుండి మట్టిని తరలిస్తున్నారని వారి వివరాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పడాల సతీష్‌చారి, భీమ్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, కళ్ళెం రాఘవరెడ్డి, నందు, కంజర్ల గణేష్, బాలు, సురేష్, కాసుల జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, అందెల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్, ఈద్గాలో ప్రత్యేక ప్రార్ధనలు

## -శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్, డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్

*భువనగిరి ప్రభాతవార్త:*

బక్రీద్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో నూతనంగా కేటాయించిన ఈద్గా ప్రాంతంలో ముస్లింలతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమిష్టి ప్రయోజనం కోసం వ్యక్తిగత స్వార్ధాన్ని విడిచి త్యాగాలకు సిద్ధపడినప్పుడే సమాజ హితం జరుగుతుందని త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగని అన్నారు. భక్తి త్యాగం కరుణ విశ్వాసం అనే గొప్ప గుణాలను పెంపొందిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సకల మత విశ్వాసాలను, సాంప్రదాయాలను గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన కొనసాగుతుందని తెలిపారు. శాంతియుతంగా అన్ని వర్గాల ప్రజలు జీవించే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర పాలన జరుగుతుందని, మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని అన్నారు. అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హాజరత్ ఇబ్రహీం త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండుగ అని ముస్లింలకు కీలకమైన పండుగలల్లో ఒకటని అన్నారు. పేద ధనిక తారతమ్యం లేకుండా ప్రతిఒక్కరు కలిసి జరుపుకోవడమే బక్రీద్ ముఖ్యఉద్దేశమని, సీఎం కేసీఆర్ పాలనలో హిందూ, ముస్లింలు ఐక్యత గంగా జామున తహజీబ్‌ని తలపిస్తుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఎల్లవేళలా ముస్లిం మైనార్టీల సంక్షేమం కోరుకునే వ్యక్తి, ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిరు. ఈ కార్యక్రమంలో డిసిపి రాజేష్ చంద్ర, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కుంభ అనిల్‌కుమార్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్





లీడర్ ప్రమోద్‌కుమార్, మున్సిపాల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్‌లు పాల్గొని, ప్రార్ధన జరిపారు. అనంతరం ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

# వైభవోపేతంగా యాదాద్రిలో స్వాతి నక్షత్ర పూజలు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి ఆలయంలో లక్ష పుష్పార్చనను అర్చక స్వాములు వైభవోపేతంగా నిర్వహించారు. లక్ష పుష్పార్చన పూజలను మాసంలో శుద్ధ ఏకాదశి, బహుళ ఏకాదని రోజున నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. స్వామి వారి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రం పురస్కరించుకుని భక్తులు స్వామి వారి కొండ చుట్టూ కాలినడకన అత్యంత భక్తి శ్రద్ధలతో నడిచి గిరి ప్రదక్షిణ పూర్తి చేసిన అనంతరం స్వామివారిని దర్శించుకుంటారు. ఈ స్వాతి నక్షత్రం రోజు స్వామి వారిని కొండ చుట్టూ ప్రదక్షణ చేసే భక్తులు కోరుకున్న కోరికలు నెరవేరుతాయని గ్రహపీడలు, ఆర్థిక ఇబ్బందులు తొలుగుతాయని ప్రగాఢ నమ్మకం. కావున గురువారం భక్తులు అధిక సంఖ్యలో భక్తులు గిరి ప్రదక్షణ చేసుకుని స్వామి వారిని దర్శించుకున్నారు.

# యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి సేవలో ప్రముఖులు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై కొలువైన స్వయంభు శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని గురువారం ప్రముఖులు దర్శించుకున్నారు. వీరిలో అడిషనల్ డీజీపీలు రాజేష్‌కురానా ఐపీఎస్, గరిమ భాట్‌నగర్ ఐపీఎస్ కలిసి దర్శించుకున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మహిళా కమీషనర్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి, వరంగల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, జాతీయ సంచార జాతుల అభివృద్ధి, సంక్షేమ బోర్డు సభ్యుడు తురక నరసింహాలు విరివిగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా వీరంతా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

# మంత్రి జగదీష్‌రెడ్డిని సన్మానించిన భాస్కర్‌రెడ్డి

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త ::*



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డిని బాహుపేట కాలనీ చైర్మన్ పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి సన్మానించారు నార్మల్ మదర్‌డైరీ ప్రధాన కార్యాలయం హయత్ నగర్ నందు పలు ప్రారంభోత్సవాలకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన మంత్రిని పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు అందిస్తున్న రూ.4ల ప్రోత్సాహక డబ్బులను విడుదల చేయాలని మంత్రిని కోరినట్లు భాస్కర్‌రెడ్డి తెలియజేశారు.

# తొలి ఏకాదశి పూజలు

నకిరేకల్, జూన్ 29 ప్రభాతవార్త :

తొలి ఏకాదశిని పురస్కరించుకుని నకిరేకల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పట్టణంలోని శివాలయం, ఆంజనేయస్వామి దేవాలయాలలో కూడా తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటేశ్వరస్వామి దేవాలయంలో సుప్రభాతసేవ, పంచామృత అభిషేకం, తోమాల సేవ, విష్ణుసహస్రనామ పారాయణం, విశేష పూజలు నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ చైర్మన్ కందాళ శోభారాణి శ్రీనివాస్‌రెడ్డి, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజానాయకులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి - ఉషయ్య

నార్కట్‌పల్లి, జూన్ 29 ప్రభాతవార్త

పదవులు, ప్రాంతాల భేదాలు లేకుండా ఎక్కడ ప్రజలకు ఏ అవసరమున్నా నేనున్నానంటూ స్పందించే ప్రజానాయకులు కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు. మండలంలోని బ్రాహ్మణవెల్లెంల గ్రామంలో చౌడంపల్లి నుండి బ్రాహ్మణ వెల్లెంల (గొల్లోంబావి) వరకు రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నామని గ్రామ ప్రజలకు ఆయనను ఆశ్రయించగానే తన సొంత డబ్బులతో మట్టిరోడ్డు వేయిస్తానని హామి ఇచ్చి నిధులను అందించారు. గురువారం మట్టి రోడ్డు పనులను ఆయన మాజీ ఎంపిపి పబ్బతిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, యాదవ సంఘం అధ్యక్షులు నల్లబోతు సత్తయ్య, ఉపసర్పంచ్ వెల్లెంల గోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు సోమనబోయిన నర్సింహ్మ (పెద్దగొల్ల), వెంకన్న, లింగయ్య, లక్ష్మణ్, మహేష్, స్వామి, యాదగిరి, కృష్ణయ్య, రవి, మల్లేష్, మధు, నాగరాజు, నర్సింహ్మ, గిరి, యాదయ్య, మల్లేష్, మధు (చిన్న), బింగి శ్రీను, విశ్వనాధుల లింగాచారి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ముస్లీం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన దైద

నకిరేకల్, జూన్ 29 ప్రభాతవార్త :



బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు గురువారం నకిరేకల్‌లో ఘనంగా నిర్వహించారు. పట్టణ శివారులోని వాసవి నగర్‌లోని ఈద్గా వద్ద భక్తి శ్రద్దలతో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. బక్రీద్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు సర్వర్‌మియా, యూసుఫ్, అబ్దుల్ మజీద్, చెనగోని రాజశేఖర్, నర్సింగ్ మహేష్, వంటెపాక నతీష్, వంటెపాక నక్షత్, దైద సురేష్, మహేష్, సాయి, మధు, చంద్రయ్య, ప్రభు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## సాయిచంద్ మృతికి నివాళులు

నకిరేకల్, జూన్ 29 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పోరేషన్ చైర్మన్, కవి గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు వేద సాయిచంద్ గుండెపోటుతో మృతి చెందడం బాధాకరం అని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సాయిచంద్ మృతి పట్ల నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

త్రిపురారం, 29జూన్, ప్రభాతవార్త:

సొంత స్థలం ఉండి ఇంటిని నిర్మించుకునే నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి ఇచ్చే ఆర్థిక సహాయాన్ని 5లక్షలకు పెంచాలని, గ్రామ సభల్లో అర్హుల గుర్తింపులో పారదర్శకత పాటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ కోరారు. గురువారం గోగుల ఇద్దయ్య అధ్యక్షతన నిర్వహించిన పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని, ప్రజలకు న్యాయం జరిగేందుకు ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉద్యమాలుచేయక తప్పదన్నారు. అదే క్రమంలో ఇంటి స్థలాల సాధనకై జులై 3న నిర్వహించే కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలన్నారు. అర్హులైన వారందరికీ ఇంటి స్థలంతో పాటు ఏక కాలంలో రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని, ప్రస్తుత సీజన్‌లో నకిలీ, కల్తీ విత్తనాల విక్రయదారులపై జిల్లా అధికారులు నిఘా పెంచి బాధ్యులపై పిడియాక్టు నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి దైద శీను, మండల కమిటి సభ్యులు కొప్పు వెంకన్న, దైద జానకమ్మ, నర్సిరెడ్డి, అంజయ్య, ఎస్‌కె జానీ తదితరులు పాల్గొన్నారు

## దైదకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని శ్రీశైలం వెళ్ళిన యూత్ కాంగ్రెస్ నాయకులు

నకిరేకల్, జూన్ 29 ప్రభాతవార్త :




కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్‌కు కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్‌ను ఇవ్వాలని కోరుతూ నకిరేకల్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీశైలంకు బయలుదేరినట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ పేద ప్రజలకు కష్టం వస్తే వెంటనే స్పందించి తన వంతు సహాయం చేసే నాయకుడు దైద రవీందర్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని కోరారు.

# సాయిచంద్‌కు నివాళ్లు

ఆలేరు, జూన్ 29, ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమ గాయకుడు, ప్రజా కళాకారుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ ఆకస్మిక మరణం చెందడంతో గురువారం రోజున బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మల్లేష్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రందాల డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, ఆర్పిఏ మెంబర్ పంతం కృష్ణ, అంజన్‌కుమార్, ముదిగొండ శ్రీకాంత్, మన్నె సంతోష్, ఆలేరు యూత్ అధ్యక్షులు పూల శ్రవన్, బింగి గణేష్, ఎండి ఫయాజ్, ఎస్‌కే మహమూద్ టింకు, కటకం బాలరాజ్, కందుల వినయ్, బాసాని ప్రశాంత్, నేత నాగిళ్ల, రాజు, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిచంద్ మృతి తీరనిలోటు: రామ్‌లక్ష్మణ్

మోతె, జూన్ 29, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చంద్ అకాల మరణం పట్ల యూత్ తెలంగాణ ప్రజలకు తీరనిలోటని తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా సారథులు పల్లెల రామ్‌లక్ష్మణ్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో సాయి చంద్ మృతికి సంతాపంగా మౌనం పాటించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు ఆకర్షితుడై నాటి నుండి పాటతో పాటు ప్రజా సమస్యలపై అలుపెరగని బాటసారిగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోసించిన కవి గాయకునిగా అలుపెరగని పోరాట స్పూర్తి తగిలించడం జరిగిందని తెలిపారు. నేడు బంగారు తెలంగాణకు బాటలు వేసే దిశగా పనిచేస్తున్న నిజాయితీ కలిగిన కవి కళాకారుడని కొనియాడారు. సాయిచంద్ కుటుంబానికి ప్రగాడ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. వెంకన్న, జి. క్రాంతి, రవి, గంగాదర్‌బాబు, డి. సాయి, పాప, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

పెన్‌పహాడ్, జూన్ 29, ప్రభాతవార్త:



ముస్లింల పవిత్ర పండుగ బక్రీద్‌ను మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని ముస్లిం సోదరులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖబ్రాస్తాన్‌ల వద్ద మత పెద్దలతో కూడి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం పెద్దలకు పాయితలు ఇచ్చి మజీద్‌లో వారి పేరున ఖురాన్ గ్రందాన్ని పటించి ఒకరిని ఒకరి అలింగనం చేసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు షేక్ రఫీ, లతీఫ్, సైదులు, రహమాన్, జానిమియా, ఫకీర్ సబ్, జాకిర్ హుస్సేన్, మహబూబ్ అలీ, ఉస్మాన్, జానీ ఫరీఫ్, చాందు పాసా, హుసేన్, రహీమ్, రజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిచంద్‌కు అశ్రునివాళి

చండూరు,29జూన్,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ బుధవారం గుండెపోటుతో మరణించారు. వారి మృతిపట్ల చండూరు మండల పార్టీ బొమ్మరబోయిన వెంకన్న దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.చండూరు చౌరస్తాలో సాయిచందు చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళవెంకన్న,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథలు పూలమాలలు వేసి అశ్రునివాళులర్పించారు.కార్యక్రమంలో ఎఫ్ఎస్ సిఎస్ చైర్మన్ కోడి సుష్మ వెంకన్న, వైస్ చైర్మన్ గుండమల శ్రీను,డైరెక్టర్ మొగుదాల దశరథ, ఉడతలపల్లి ఎంపిటిసి కావలి మంగమ్మప్రసాద్, చొప్పరివారిగూడెం సర్పంచ్ చొప్పరి అనురాధ వెంకన్న, నెర్మట సర్పంచ్ నర్సింహారెడ్డి, ఇడికుడ సర్పంచ్ లింగయ్య, కోఆప్షన్ మెంబర్ ముజ్జు, వహిద్, యూత్ అధ్యక్షులు మొగుదాల వెంకన్న,నాయకులు ఎండి. హైమద్,పున్న సైదులు,నకిరకంటి లింగస్వామి,రంగన్‌బాయి వెంకన్న,యువనాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

త్రిపురారం,29జూన్,ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన మద్దూరు లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులను స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి, ఓదార్చి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి ఆపద సమయంలోఅండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చింతకాయల యాదయ్య,బైరం శ్రీను,నాయకులు బైరం కృష్ణ, తదితరులు ఉన్నారు.

## జిల్లాస్థాయి క్రికెట్ క్రీడలు ప్రారంభం



త్రిపురారం,29జూన్,ప్రభాతవార్త:

మండలంలోని దుగ్గేపల్లి గ్రామంలో దుగ్గేపల్లి క్రికెట్ టీం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ క్రీడలను టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ స్థానిక సర్పంచ్ చిలుక స్వప్న జాన్‌రెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యాన్ని,స్నేహబంధాలను పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అక్కి సతీష్, ప్రశాంత్, వంశీ,జగన్,శ్రీను,రవి,గోవింద్, తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం:

మండలంలోని కోమటిగూడెంలో మృతిచెందిన అనుముల అంజయ్య కుటుంబాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

## భూశెట్టి హరిబాబు మృతి బాధాకరం

చింతపల్లి,29జూన్,ప్రభాతవార్త:



చింతపల్లి మండలం నరసర్లపల్లి గ్రామానికి చెందిన భూశెట్టి హరిబాబు అకాల మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు , దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.గురువారం నరసర్లపల్లి గ్రామంలో హరిబాబు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటంబ సభ్యులను పరామర్శించి 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ,వారిలో మనోధైర్యాన్ని నింపి ,భూశెట్టి హరిబాబు ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, సర్పంచ్ పున్రెడ్డి సుమతిరెడ్డి, ఉప సర్పంచ్ శ్రీను, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి పరమేష్, పున్రెడ్డి మణికాంత్‌రెడ్డి, ఆకుల కిరణ్‌కుమార్, భీమయ్య, మధు,కుమార్,విష్ణు,శ్రీకాంత్, సిరసనగండ్ల శ్రీను,వెంకటయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## భక్తి శ్రద్దలతో బక్రీద్ పర్వదిన వేడుకలు

త్రిపురారం,29జూన్,ప్రభాతవార్త:



త్యాగానికి,భక్తికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పర్వదిన వేడుకలను గురువారం మండల కేంద్రంతో పాటు పెద్దదేవులపల్లి, అప్పలమ్మగూగెం,బాబుసాయిపేట, రాగడప తదితర గ్రామాలలో ముస్లీ సోదరులు ఘనంగా జరుపుకున్నారు.తెల్లవారుజామున ముస్లీం సోదరులు ప్రత్యేకంగా అలంకరించిన మసీదులలోప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పరస్పరం ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు,అభినందనలు తెలుపుకున్నారు.ముస్లిం సోదరులకు ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి,ఎస్ఐ గుండు శోభన్‌బాబు,ఏఎస్ఐ సత్తు రామయ్య, వివిద పార్టీల రాజకీయ నాయకులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ దస్తగిరి మండల కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె. హుస్సేన్, జహంగీర్, నాయిబ్ రసూల్, సైదావలి, నాగుల్‌మీరా, షరీఫ్,తదితరులు ఉన్నారు.

## ఆపన్నులకు అండగా ఉంటాం

త్రిపురారం,29జూన్,ప్రభాతవార్త:

నిరుపేద అభాగ్య కుటంబాలకు చెందిన వ్యక్తులు మృతి చెందితే వారి దహనసంస్కారాలకుహాజరైన బంధుమిత్రులకు భోజనాలు అందించి అండగా ఉంటామని బుసిరెడ్డి ఫౌండేషన్ సాగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మండలి లింగయ్య అన్నారు. మండలంలోని కోమటిగూడెం గ్రామానికి చెందిన అనుముల అంజయ్య గురువారం మృతిచెందడంతో ఆయన అంతిమ సంస్కారాలకు హాజరైన బంధుమిత్రులకు ఉచితంగా భోజన సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని, ఫౌండేషన్ సహాయం కొరకు 9346534535ను సంప్రదించాలన్నారు

## తొలిఏకాదశి ప్రత్యేక పూజలు

చండూరు రూరల్,29జూన్,ప్రభాతవార్త:



మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటి వారిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ గజ్జెల కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కురుపాటి సైదులు, జక్కల శ్రీను,బొమ్మకంటి సైదులు,సోము రవికుమార్, కారింగు శ్రీకాంత్, దొంతరగొని వెంకట్ ముదిరాజ్,తదితరులు

## పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి, జూన్29, ప్రభాతవార్త:

కేతేపల్లి మండలం గుడివాడ గ్రామంలో నర్సింగ్ మహేష్ అనారోగ్యంతో మరణించడంతో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 20వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామంలో తండు అంజయ్య గౌడ్ అనారోగ్యంతో మరణించడంతో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## వృద్దురాలికి సహాయం అందించిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

కేతేపల్లి, జూన్29, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలం చీకటిగూడెం గ్రామానికి చెందిన తాపిసి సత్తెమ్మ ఒంటరి మహిళ, నిరుపేద కుటుంబం అద్దె ఇంట్లో ఉంటుంది. ఎటువంటి ఆధారం లేదు. వీరికి లిటిల్ సోల్చర్స్ ఫౌండేషన్ వారు మందులకి రూ. 5వేలు, రెండు నెలలకు సరిపడా నిత్యావసరాలు, 25కెజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కృష్ణ ప్రసాద్, చీకటిగూడెం సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు, గ్రామస్తులు నల్లపు నాగేశ్వర్‌రావు, ముత్తినేని నర్సయ్య, సునీత, వెంబడి మురళి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూలమాల వేసి నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్

కేతేపల్లి, జూన్29, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలం గుడివాడ గ్రామంలో బిజెపి బూతు అధ్యక్షులు నర్సింగ్ మహేష్ మరణించగా వారి భౌతికాయంకి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిట్యాల మాజీ జెడ్పిటిసి శేపూరి రవీందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట అసెంబ్లీ కన్వీనర్ మైల నర్సింహ, కేతేపల్లి మండల పార్టీ అధ్యక్షులు రాచకొండ గోపి, తదితరుతు పాల్గొన్నారు.

## సాయిచందుకి నివాళులర్పించిన మాజీ యంపిటిసి మట్టి సునిత




కేతేపల్లి, జూన్29, ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమ సారధి గాయకుడు సాయిచందు అకాల మరణానికి చింతిస్తూ కేతేపల్లి మండల కేంద్రంలో మాజీ ఎంపిటిసి మట్టి సునిత నివాళులర్పించింది. దోమలపల్లి సంపత్ మరియు టిఆర్ఎస్ కార్యకర్తలు మహిళా కార్యకర్తలు పాల్గొని సాయిచందు ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలిపినారు.

# అడ్డు తొలగించారు...అడ్డంగా వదిలేసారు

నూతనకల్ 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలో రోడ్డుకు ఇరుపక్కల ఉన్న చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్నాయని విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు గత మూడు రోజుల క్రితం కొమ్మలను నరికేసి రోడ్డు పక్కనే పడవేసి వాటిని తొలగించకపోవడంతో రోడ్డుపై అడ్డం రావడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. చెట్లు నరికి మూడు రోజులు అయినప్పటికి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నప్పటికి విద్యుత్ శాఖ సిబ్బంది ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయంగా మారింది. తుంగతుర్తి శాసన సభ సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ప్రత్యేక శ్రద్ధతో సుమారు మూడు కోట్ల వ్యయంతో రోడ్డు విస్తరణ చేపట్టి సిసి రోడ్డు నిర్మాణం చేసినప్పటికి కొంత మంది దుకాణదారులు వ్యర్థ పదార్థాలను రోడ్డుపై నిర్లక్ష్యంగా వేయడంతో



పాటు ఇప్పుడు విద్యుత్ శాఖ వారి నిర్లక్ష్యంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు అడ్డంగా కొట్టివేసిన చెట్ల కొమ్మలను తొలగించాలని గ్రామ ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

# సాయిచంద్ ఆకస్మిక మరణం అత్యంత భాదాకరం

ఆలేరు, జూన్ 29, ప్రభాతవార్త:

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ ప్రముఖ గాయకుడు సాయిచంద్ అకాల మరణం పట్ల రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆలేరు మండలం కొలనుపాకలో గురువారం ఆమె స్థానిక నాయకులతో కలిసి సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ పునర్నిర్మాణంలో సాయిచంద్ సేవలు చిరస్మరణీయంగా నిలిచి పోతాయని రాష్ట్ర సాధనలో సాయిచంద్ పాత్రను గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి కళాకారుడిగా గాయకుడిగా పేరు తెచ్చుకున్న సాయిచంద్ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ఆటపాటలతో ప్రజల్లో ఉద్యమస్ఫూర్తిని రగిలించారని వివరించారు. సాయిచంద్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంగా ఉండాలని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల



శ్రీనివాస్, మామిడాల భాను, సింగల్ విండో డైరెక్టర్ అరె మల్లేశం, మాజీ వైస్ చైర్మన్ గ్యాలపాక నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, గడ్డం రాజు, కటకం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మూగబోయిన ఉద్యమ గళానికి అశ్రునివాళి

చింతపల్లి,29జూన్,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ , ప్రముఖ గాయకుడు సాయిచంద్ మృతిపై టిఆర్ఎస్వీ చింతపల్లి మండల అధ్యక్షులు ఆరెకంటి మురళి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. మూగబోయిన స్వరానికి విప్లవ జోహార్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఒక గొప్ప గాయకుడిని,భవిష్యత్తు నాయకుని కోల్పోయిందని ఆయన అన్నారు. తన ఆటపాటలతో తెలంగాణ ఉద్యమంలో,అదేవిదంగా తెలంగాణ రాష్ట్ర పున:నిర్మాణంలో సాయిచంద్ పాత్ర విశేషమైనదని ఆయన అన్నారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకుమనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడ్ని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ చింతపల్లి మండల సహాయ కార్యదర్శి దండేటికర్ ప్రసాద్,వందనపు ఆంజనేయులు,రమేష్ ,ఎర్ర వెంకటయ్య, ఆరెకంటి యాదగిరి, గార్లపాటి రవిచంద్ర, కర్నాటి శంకర్,వింజమూరి కళ్యాణ్,దుబ్బ నరసింహ,తదితర బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం

ఆలేరు, జూన్ 29, ప్రభాతవార్త



: తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి వర్యులు గుంటకండ్ల జగదీస్‌రెడ్డి సూర్యాపేట ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం రోజున ఆలేరు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం చైర్మన్ నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ మోతుపల్లి జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మన్ పొరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి మంత్రికి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం నూతన పాలకవర్గానికి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మార్కెట్ డైరెక్టర్లు పత్తి వెంకటేష్, కుండే సంపత్, మోతీరామ్ నాయక్, గుంటి శ్రీశైలంయాదవ్, ఎగ్గ అశోక్, భూసాని వెంకటేష్, కౌన్సిలర్ రాయపురం నరసింహులు, ఆలేరు బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, సీనియర్ నాయకులు కర్రే అశోక్, ఆలేరు రైతు విభాగం అధ్యక్షులు జూకంటి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గా నమాద్‌కు గేటు బహుకరణ: జనగాం ఉపేందర్

ఆలేరు, జూన్ 29, ప్రభాతవార్త:

ఆలేరు మున్సిపాలిటీ ఆరో వార్డు బహదూర్ పేట సివిల్ సప్లై గోదాం వెనకాల ఈద్గాకు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి 35,000 విలువ చేసే గేటును బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లింలకకు ఇచ్చిన మాటకు బక్రీద్ పండుగ సందర్భంగా గేటు బహుకరించానని ఆయన అన్నారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, సింగిల్ విండో డైరెక్టర్ కట్టగోముల సాగర్, వెంకటస్వామి, జైనద్దీన్, ఉప్పలయ్య, ఏజాద్, మజీద్, కమిటీ ప్రెసిడెంట్ హజ్మత్ సలీం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు

తుంగతుర్తి 29 ప్రభాతవార్త



మండల కేంద్రంలో ముస్లీంలు గురువారం ఘనంగా బక్రీద్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ మేరకు స్థానిక ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు ముస్లీంలు సామూహికంగా చేశారు. ఈ మేరకు మత గురువు మౌలానా అబ్దుల్ ఆహద్ మాట్లాడుతూ త్యాగానికి విశ్వాసానికి కరుణకు ఐక్యతకు ప్రతీక బక్రీద్ పర్వదినం అని అన్నారు. ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే పండుగ ప్రతి ఒక్కరూ చెడు మార్గాన్ని వీడి మంచి మార్గాన్ని ఎంచుకొని పయనించినట్లయితే దేవుడి కృప వారిపై ఉంటుందన్నారు. ఈ మేరకు కురాన్ పటనం గావించారు. అనంతరం ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లీంలకు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్, ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ సైదులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదీనా మస్జిద్ అధ్యక్షులు ఉస్మాన్ అన్వర్ అలీ, సాబ్ జాన్ సార్ దస్తగిరి, భాష, అమీర్, మన్సూర్ అలీ, మీరసాబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి నివేదన సభకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

తుంగతుర్తి 29 ప్రభాతవార్త

తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించే తుంగతుర్తి ప్రగతి నివేదన సభకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి భారీ సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించే ప్రగతి నివేదన సభకు ప్రతి గ్రామం నుండి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్, ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు ఆధ్వర్యంలో నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలతో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

# ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

జాజిరెడ్డిగూడెం 29 ప్రభాతవార్త



మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో బక్రీద్ పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో గురువారం ఘనంగా నిర్వహించారు. జాజిరెడ్డిగూడెంలోని మసీదు వద్ద పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో దర్గా ఖాదిం మౌలానా, నసీర్ అలీ, జానీ, హబీబ్, అబ్దుల్ రెహమాన్, జహంగీర్, రషీద్, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

# యండి యూసుఫ్‌జానీని శాలువా కప్పి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన వేదాస్ శ్రీధర్‌కుమార్

కేతేపల్లి, జూన్29, ప్రభాతవార్త:

బక్రీద్ పండుగ సందర్భంగా కేతేపల్లిలోని టిపిసిసి ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎండి యూసుఫ్‌జానీ ఇంటికి మాజీ శాసన సభ్యులు వేదాస్ వెంకయ్య, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వేదాస్ శ్రీధర్‌కుమార్ శాలువాతో బొకేతో బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ టౌన్ యూత్ అధ్యక్షులు గుండా జలంధర్‌రెడ్డి, గుణగంటి రాజు, గ్రామశాఖ అధ్యక్షులు భయ్యా ముత్తయ్య, నాగరాజు, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :
నల్లగొండ పట్టణం మునుగోడు రోడ్డులోని ఈద్గాలో గురువారం బక్రీద్ పండుగ వేడుకలను ముస్లీం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ వేడుకలలో నల్లగొండ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిలు పాల్గొని ముస్లీం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం అనే గొప్ప గుణాలతో బక్రీద్ పండుగ ప్రజల్లో పెంపొందిస్తుందన్నారు. సకల మత విశ్వాసాలను, సాంప్రదాయాలను ముఖ్యమంత్రి కేసిఆర్ పెద్ద పీట వేశారన్నారు. సర్వమత సమ్మేళనాలకు రాష్ట్రం ప్రతీకని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, బిఆర్ఎస్ నాయకులు అమిత్‌రెడ్డి, నిరంజన్ వలి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు జమాల్ ఖాద్రి, మైనారిటి సంఘం పట్టణ అధ్యక్షుడు అన్వర్, నాయకులు షబ్బీర్, భషీర్, ముస్తఫా, ఖాసిం తదితరులు ఉన్నారు.

## స్నేహశీలికి కన్నీటి వీడ్కోలు

మోత్కూరు, ప్రభాతవార్త :



గాయకుడు, నాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ హఠాన్మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని మోత్కూరు సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి అన్నారు. గురువారం సాయిచంద్ పార్థివదేహానికి పూలమాల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ .. తన గళంతో ఉద్యమ స్పూర్తిని రగిలించిన ఉద్యమకారుడు ఆత్మీయ సోదరుడి అకాల రమణం నాకు వ్యక్తిగతంగా తీరని లోటని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సాయిచంద్ కుటుంబసభ్యులకు ఆ దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా తొలిఏకాదశి పర్వదినం

హాలియా, ప్రభాతవార్త. జూన్ 29:



అనుముల మండలంలో, హాలియా మున్సిపాలిటీలో తొలిఏకాదశి పర్వదినాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా హాలియాలోని శ్రీస్వయంభూ వెంకటేశ్వరస్వామి అలయం, సాయిమందిరం, రామాలయం, శివాలయాల్లో భక్తులు తెల్లవారుజామున నుంచే పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం తులసి అర్చనలు, సాయంత్రం సామూహిక శ్రీ విష్ణుసహస్ర నామ స్తోత్ర పారాయణం తదితర పూజా కార్యక్రమాలను భక్తులు నిర్వహించారు.

## సాయించంద్ అకాల మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటు -బీఆర్ఎస్ఎస్

మోత్కూరు, ప్రభాతవార్త :
తెలంగాణ ప్రజా గాయకులు, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, బహుజన బిడ్డ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ అకాల మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటని బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బీఆర్ఎస్ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం మోత్కూరులో సాయిచంద్ అకాల మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ .. తెలంగాణ మలిదశలో ఉద్యమంలో ఉద్యమమే ఊపిరిగా ఆటపాటలతో తన గళాన్ని విప్పి తెలంగాణ సమాజానికే కాకుండా బాహ్య ప్రపంచానికే తెలియజేశారని ఆయన సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమమే ఊపిరిగా భావించి రాతి బొమ్మల్లోనా కొలువైన శివుడా అంటూ రాష్ట్ర సాధనకు ప్రాణ త్యాగం చేసిన అమరులపై అనుసరించి తన పాటను తెలంగాణ ప్రజలను నేటికి ఆలోచింపజేస్తున్నాయని అన్నారు. రాష్ట్ర సాధనకు నిరంతరం శ్రమించిన సాయి చంద్ సేవలను చిరస్మరణీయమన్నారు. ఈ



కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లెంకల వేణు, బీసీ సంఘం నాయకులు లాధినేని సోమేశ్, కే.జనార్ధన్, తొంట నరేష్, మల్లేష్‌రాజ్, నర్సింహ్మా, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సాయి చంద్ మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

వలిగొండ ప్రభాతవార్త:



సాయిచంద్ మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని స్థానిక బిఆర్ఎస్ నాయకులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో పోరు కెరటమై పోరాడిన వ్యక్తి రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చందు అకాల మరణంతో గురువారం మండల కేంద్రంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సాయి చందు చిత్రపటానికి పలువురు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమ్మె లింగస్వామి, ఐటిపాముల ప్రభాకర్, ఎడవెలిన శాంతికుమార్, శ్రీరాముల నాగరాజు, కొండూరు వెంకటేశం, సోమనబోయిన సతీష్, పబ్బు వెంకటరమణ, ఈతప నరసింహ, ఎమ్మె లక్ష్మయ్య, పోలేపాక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## రాతి గుండెలను సైతం కరిగించిన కళాకారుడు సాయి

### -ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద భిక్షమయ్యగౌడ్

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



రాతి గుండెలను సైతం కరిగించిన కళాకారుడు సాయి అని, మా అందరి ఆత్మీయుడు చనిపోయాడనే వార్త జీర్ణించుకోలేకపోతున్నామని ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. చిన్న వయస్సులోనే చనిపోవడం బాధాకరమని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నానని ఆయన అన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు

పెన్‌పహాడ్, జూన్ 29, ప్రభాతవార్త:
మండలంలోని శివాలయాల్లో గురువారం ముక్కోటి ఏకాదశి పూజలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలైన దూపహాడ్, లింగాల, పెన్‌పహాడ్, అనంతారం, నాగులపహాడ్, నారాయణగూడెం, శివాలయాల్లో శివనమా స్మరణ మారుమోగింది. ఈ సంవత్సరం తొలి ఏకాదశి మొదటి పండుగ కావడంతో రైతులు ఎరువాకకు దుక్కుటేద్దులను సిద్ధం చేసుకొని నాగళ్లకు పూజలు నిర్వహించారు. ఈ ఏడాది పంటలు బాగా పండి సుఖసంతోశంతో ఉండాలని కోరుకుంటూ ఏరువాక మొదలు పెట్టారు. ఏకాదశి పండుగ సందర్భంగా ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్‌పిటీసీ మామిడి అనిత అంజయ్య, రైతు సామాన్వయ సమితి మండల కన్వీనర్ పాదిలా నాగార్జున, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామాల్లోని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మా గ్రామానికి మిషన్ భగీరథ నీళ్ళ రావడం లేదని వినతిపత్రం

గుర్రంపోడ్, జూన్29, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండలం మొండికానిగూడెం, పెద్దబావిగూడెం గ్రామాలకు మిషన్‌భగీరథ నీళ్ళు రావడం లేదని మండలంలోని పాల్వాయి గ్రామం వరకే మిషన్ భగీరథ నీళ్ళు వచ్చి గుర్రంపోడ్ మండలంలోని చివరి గ్రామమైన మా గ్రామాలకు పైపులైను ద్వారా నీళ్ళు వచ్చేటట్లు చేయాలని సర్పంచ్, గ్రామ ప్రజలు ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లని కోరారు. వెంటనే స్పందించిన ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ దృష్టికి తీసుకెళ్ళి గ్రామానికి మంచినీళ్ళు వచ్చేటట్లు చేస్తామని హామీ ఇచ్చారు. మిషన్ భగీరథ డిఈతో మాట్లాడి సమస్యను వివరించారు. స్పందించిన డిఈ త్వరలోనే గ్రామానికి మిషన్‌భగీరథ నీళ్ళు వస్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దుండిగళ్ళ పద్మ వెంకటేశ్వర్లు, ఇరిగి సైదులు, విరిగి వెంకటమ్మ, ఇరిగి రాములమ్మ, జి. లక్ష్మమ్మ, శారదమ్మ, వెంకటమ్మ, ఇరిగి బిక్షమయ్య, ఇరిగి ఈశ్వరయ్య, ఇరిగి సీతయ్య, ఇరిగి లవకుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

నాగార్జునసాగర్, జూన్29, ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ పర్యాటక కేంద్రం తొలి ఏకాదశి సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది ఉదయం నుండి భక్తులు కృష్ణానదిలో స్నానాలు ఆచరించి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దులుగా ఉన్న నాగార్జునసాగర్‌కు ఇరు రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. ఈ సందర్భంగా సాగర్‌లోని విజిపి గాట్‌లోని శివాలయం, శ్రీ భక్తమార్కండేయ దేవాలయం, కన్యకా పరమేశ్వరి శివాలయం, గీతా మందిరం, సాయిబాబా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు భజనలు నిర్వహించారు.

## ఘనంగా బక్రీద్

హాలియా, ప్రభాతవార్త. జూన్ 29:



అనుముల మండలంలో, హాలియా మున్సిపాలిటీలో బక్రీద్ పండుగను ముస్లీం సోదరులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఇబ్రహీంపేట ఈద్గా వద్ద ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ఒకరినొకరికి శుభాకాంక్షలను తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో ముస్లీం మైనార్టీ నాయకులు అంజాద్‌ఖాన్, అక్బర్ఖన్, ఇక్బాల్, మహెబూబ్‌ఖాన్, ఖలీల్ఖాన్, జాఫర్, లతీఫ్‌ఖానఫ్, షేక్ నజీర్, అఫ్రోజ్‌ఖాన్ తదితర ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

# ఉద్యమగాయకునికి నివాళులు అర్పించిన జడ్పీచైర్మన్

నార్కట్‌పల్లి, జూన్ 29 ప్రభాతవార్త

బుధవారం గుండెపోటుతో హఠాన్మరణం చెందిన తెలంగాణ ఉద్యమ గాయకులు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచందు మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ నల్లగొండ జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి , జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డితో కలిసి గురువరాం సాయిచందు పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.రాష్ట్ర సాధనలో ఆయన పాట అనే ఆయుధంతో ముందుకు సాగిన విధానాన్ని గుర్తుచేసుకున్నారు.వారి వెంట కౌన్సిలర్ మోహన్‌బాబు, ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య తదితరులు ఉన్నారు.



# సాయిచంద్‌కు నివాళులు అర్పించిన నాయకులు

నార్కట్‌పల్లి, జూన్ 29 ప్రభాతవార్త



ప్రముఖ గాయకులు తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ గుండెపోటుతో హఠాన్మరణం చెందడంతో గురువరాం నార్కట్‌పల్లి పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్రను గుర్తు చేసుకుని జోహార్లు పలికారు.కార్యక్రమంలో మండల మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజి సర్పంచ్ అచ్చాలు గౌడ్, మాజి మండల అధ్యక్షుడు సట్టు సత్తయ్య, వేముల నర్సింహ్మా, మట్టిపల్లి శ్రీను, మేడబోయిన రాంబాబు, జిల్లా పృధ్వి రాజ్, సంపత్, పులిజాల రవి, సంపత్, మాదాసు విజయ్, రాజు, మణి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి : ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ రూరల్, జూన్ 29 ప్రభాతవార్త

బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ద్వారానే గ్రామాల సమగ్రాభివృద్ధి జరుగుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. వేములపల్లి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకలు కుసుమ రవికుమార్‌రెడ్డి అధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే భాస్కర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, జడ్‌పిటిసి ఇరుగు మంగమ్మవెంకటయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, నర్సిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, వాడపల్లి



సోమయ్య, తుమ్మల మంగయ్య, నరేష్, సంతోష్, యాదగిరి, రాంబాబు, మహేష్, శివ, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక బస్సులు

నార్కట్‌పల్లి, జూన్ 29 ప్రభాతవార్త

జూలై 1 జరుగనున్న గ్రూప్ 4 ఉద్యోగ అర్హత పరీక్షకు హాజరుకానున్న పరీక్షార్థుల సౌకర్యార్థం నార్కట్‌పల్లి నుండి ఎంజి యునివర్సిటీ, నకిరేకల్, నల్లగొండ రూట్లలో ప్రత్యేక బస్సులనను నడుపనున్నామని, ఉద్యోగార్థులు ఈ సేవలను సద్వినియోగజరుచుకోవాలని నార్కట్‌పల్లి డిపో ఇంచార్జ డిఎమ్ ఎం.వెంకటలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

# రాష్ట్ర సదస్సులో పాల్గొన్న అనుముల కల్లుగీత కార్మికులు

హాలియా, ప్రభాతవార్త. జూన్ 29:



జనగాం జిల్లాలో కల్లుగీత కార్మిక సంఘం కార్యకర్తల రాష్ట్ర చైతన్య సభల సందర్భంగా గురువారం నిరవహించిన రాష్ట్ర సదస్సుకు అనుముల మండలంలోని కల్లుగీత కార్మికులు బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎమ్‌వీ రమణను మండల నాయకులు కలిశారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ మెంబర్లు వేములకొండ పుల్లయ్య, బొడ్డు లక్ష్మి, మండల అధ్యక్షులు కాట్నం యాదగిరిగౌడ్, నర్సింగ్ సైదులుగౌడ్, కాసాని సత్తయ్య, కల్లుగీత కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిచందుకి ఘనంగా నివాళులు

హాలియా, ప్రభాతవార్త. జూన్ 29:



మలిదశ ఉద్యమకారుడు సాయిచందు మరణం బీఆర్ఎస్ ఖపరీట్కాఇ తీరని లోటని, తెలంగాణప్రజలను అయన అటలపాటలతో అలరించి తెలంగాణ సామాజనకి ఎనలేని కృషి చేశారని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు చెరుపల్లి ముత్యాలు అన్నారు. గురువారం హాలియాలో సాయిచందు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా సాయిచందు అకాల మరణం చాలా బాధకరమణి, కుటుంబ సభ్యులకు పగ్రాడ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు దుబ్బ డేవిడ్‌రాజు, సురభి రాంబాబు, వడ్డే సతీస్‌రెడ్డి, బందిలి సైదులు, తాడోజు సైదాచారి, షేక్ అన్వర్, గోపిశెట్టి సైదులు, లింగాల నరేసన, గార్లపాటి ఎల్లయ్య, దుండిగల శ్రీనివాస్, కాట్నం నాగరాజు, సాయి, గడ్డం సోము, అర్య, కేతేపల్లి సైదులు, కృష్ణ, తిరుమల్, త్ఇల్, జానకిరాములు, మధు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిచంద్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, జూన్ 29 ప్రభాతవార్త



మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు ,తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ ప్రముఖ గాయకులు సాయి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.గురువారం హైద్రాబాదులో సాయి చంద్ పార్థివ దేహానికి ఆయన పూల మాలలు వేసి నివాళులు అర్పించి జోహార్లు పలికారు.

# నేడు సర్వసభ్య సమావేశం

పెన్‌పహాడ్, జూన్ 29, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ నెమ్మాది బిక్షం అద్యక్షతన నిర్వహించనున్నట్లు ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ సమావేశానికి అన్ని గ్రామాల ప్రజా ప్రతినిదులు, ఆయా శాఖల మండల, గ్రామాలస్థాయి అధికారులు తగిన సమాచారంతో సకాలంలో హాజరు కావాలని కోరారు. సభ దృష్టికి తీసుకువచ్చిన గ్రామాల్లోని ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు కృషి చేస్తారని తెలిపారు.

# ఘనంగా తోలిఏకాదశి పూజలు

నార్కట్‌పల్లి, జూన్ 29 ప్రభాతవార్త



ఆషాఢ శుద్ధఏకాదశిని తొలిఏకాదశిగా హైందవధర్మంలో అత్యంత పవిత్రంగా ఆచరించే ప్రాముఖ్యమైన రోజును మండల ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆచరించారు.గురువరాం తొలిఏకాదశి సందర్భంగా మండలంలోని దేవాయాలకు భక్తులు వెకువఝామునుండే బారులుతీరి ప్రత్యేకపూజార్చనలు చేశారు.ప్రసిద్ధశైవక్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీజడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో జిల్లా నలుమూలలనుండి భక్తులు బారుతీరి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.తొలిఏకాదశి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజార్చనలు నిర్వహించారు.

# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మాజి జడ్పీటిసి

నార్కట్‌పల్లి, జూన్ 29 ప్రభాతవార్త



మహమ్మదీయుల పవిత్ర పండుగ, త్యాగానికి మారుపేరుగా జరుపుకునే బక్రీద్ పండుగ సందర్భంగా నార్కట్‌పల్లి మండల మహమ్మదీయ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు మాజి జడ్పీటిసి దూదిమెట్ల సత్తయ్య.గురువారం బక్రీద్ సందర్భంగా స్థానిక మసీదులో ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆయన కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.ఎండి.అజీజ్, వాజిద్ అలీ, షబ్బీర్, యాసిన్ ఖాన్,దూదిమెట్ల వెంకన్న, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# రైలు కింద పడి చనిపోయిన మృతుని కటుంబాన్ని పరామర్శించిన ఈటల

భువనగిరి ప్రభాతవార్త:
సెల్ ఫోన్ల దొంగల మాఫియా కారణంగా శ్రీకాంత్ అనే నిరుపేద యువ సాఫ్ట్వేర్ ఉద్యోగి భువనగిరి మండలం పగిడిపల్లి వద్ద నడుస్తున్న రైలు నుండి కింద పడి చనిపోయాడు. మృతి చెందిన వ్యక్తి బీజేపీ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నియోజకవర్గం హుజురాబాద్ కమలాపురం మండలానికి చెందినవాడు. ఈ విషయం తెలిసిన వెంటనే ఈటల రాజేందర్ భువనగిరి ఏరియా ఆసుపత్రికి చేరుకుని మృతునికి నివాళులర్పించి పోస్టుమార్టం జరిగేంత వరకు ఉండి ప్రమాదం ఎలా జరిగిందని అడిగి తెలుసుకున్నారు. కమలాపూర్ మండలానికి చెందిన శ్రీకాంత్ బీటెక్ పూర్తి చేసి ఇన్ఫోసిస్ కంపెనీలు సాఫ్ట్వేర్ ఉద్యోగం సంపాదించాడు. వరంగల్ నుండి హైదరాబాద్‌కు వెళ్తున్న రైల్లో ప్రయాణం చేస్తూ రైలు డబ్బా మెట్ల మీద కూర్చొని సెల్ ఫోన్ మాస్తుండగా భువనగిరి స్టేషన్ దాటగానే వచ్చిన పగిడిపల్లి స్టేషన్ వద్ద రైలు వేగం తగ్గగానే అప్పటికే ప్లాన్ ప్రకారంగా ఉన్న సెల్ ఫోన్ల దొంగల ముఠా సభ్యులు కర్రతో శ్రీకాంత్ బలంగా కొట్టడంతో



నేపధ్యంలో సెల్‌ఫోన్ వదిలి అతను కిందపడిపోయాడు. తలకు ఇతర శరీర భాగాలకు బలమైన గాయాలు కావడంతో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# రఘునాథపురంలో ఘనంగా తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా నగర సంకీర్తన

రాజాపేట ప్రభాతవార్త:
మండలంలోని రఘునాథపురం గ్రామంలో మర్కుక శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసు శ్రీధర శర్మ పర్యవేక్షణలో పాండురంగ ఆశ్రమం కేంద్రంగా శతకోటి హరే రామ నామ జప యజ్ఞం పురస్కరించుకొని గ్రామగ్రామానికి జరుగుతున్న ఏకాదశి నగర సంకీర్తనలు భాగంగా రఘునాథపురం భగవత్ సేవా సమాజం శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆషాఢ శుద్ధ తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి రఘునాథపురం ప్రధాన వీధుల గుండా శివాలయం వరకు శివాలయం నుండి రామాలయం ప్రధాన వీధుల గుండా వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు అత్యంత వైభవంగా హరే రామ నామ సంకీర్తన చేయడం జరిగింది. భగవద్ భక్తులందరూ అధిక సంఖ్యలో కలిసి అద్భుతంగా హరే రామ నామ నగర సంకీర్తన నిర్వహించి భగవన్నామ ప్రచారం గావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలక లక్ష్మీనారాయణ దంపతులు, వల్లకటి బాబురావు, సామల భాస్కర్, బొడ్డుల వెంకటేశం, బింగి శివరాజ్, కటకం శ్రీనివాస్, చెన్న బాలసిద్దులు, కటకం సంతోష్, బిజ్జాల ఈశ్వర్, ఉప్పల రమేష్, దుడుక బాలాజీ, రేగొండ వెంకటేశం, పాషికంటి ఉపేందర్, బెజగం ఆత్మలింగం,



బల్ల వివేక్, కొండ సురేష్, బొడ్డు పాండరి, భీమనపల్లి రమేష్, బల్ల నాగభూషణం, లోక శ్రీనివాస్, ఆడెపు శివ, భోగ గిరి, బల్ల గణేష్, చెన్న నరసింహులు, వెంగల్దాస్ నాగేష్, లోక వెంకటేష్, సామల రమేష్, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజాపేట శ్రీరామకృష్ణ సాయి మందిరంలో తొలి ఏకాదశి పూజలు

రాజాపేట ప్రభాతవార్త:
మండల కేంద్రమైన రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో గురువారం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ శర్మ మూలమూర్తులకు అలంకరణ దీపారాధన అష్టోత్తర పూజలు నిర్వహించిన అనంతరం భక్తుల గోత్రనామాలతో సంకల్ప తొలి ఏకాదశి పండుగ ప్రాశస్త్యాన్ని భక్తులకు వివరించారు. మర్కుక శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అందరాసు శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తనం నిర్వహించడం జరిగింది. శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమైంది. ప్రధాన వీధుల గుండా ఆలయాల సందర్శన చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరే రామ నామ జపంతో గ్రామం మార్మోగింది. అభయాంజనేయ స్వామి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం, శివాలయం, మార్కండేయ స్వామిారి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయం, పుట్ట హనుమాన్ ఆలయంల ముందునుండి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ దర్శనాలు చేసుకున్నారు. ఈ



కార్యక్రమంలో డాక్టర్ భోగ జ్ఞానేందర్, నాళ్ల శేఖర్, బెజుగం నాగభూషణం, దాచేపల్లి రాజు, ఊట్కూరి అశోక్ గౌడ్, ఎక్కల దేవి సోమయ్య, పొన్న సంతోష్, పెద్ది సంతోష్, బెజుగం చంద్రశేఖర్, శ్రీను, బెజుగం శ్రీనివాసులు, బిర్రు శ్రీనివాసులు, నంగునూరు జగదాంబ, భాగ్యలక్ష్మి, కుమావత్ దీపక్, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ అర్చక స్వాములు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. మూలమూర్తులకు పూలమాలల అలంకరణ దాత ఆడెపు రమేష్ రమాదేవి దంపతులు కుటుంబ సభ్యులకు, నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

మోటకొండూర్ ప్రభాతవార్త:
గ్రామపంచాయతీ ఉద్యోగుల కార్మికులు జూలై 6వ తేదీ నుండి జరిగే సమ్మెను జయప్రదం చేయాలని మండలంలోని గురువారం మండల పరిషత్ ఎంపీడీఓ వీరస్వామికి సమ్మె మెమోరాండం ఇవ్వడం జరిగింది. అనంతరం నిర్వహించిన సమావేశం జేపీసీ చైర్మన్ కొల్లూరి ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథులుగా గ్రామపంచాయతీ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ పాల్గొని మాట్లాడుతూ.. గ్రామాలలో ఉదయాన్నే లేచి ప్రజలను రోగాల బారిన పడకుండా ప్రతిరోజు రోడ్లు శుభ్రం చేస్తూ మోరలు తీస్తూ చెత్త ఎత్తిపోస్తూ మురికి కంపును భరిస్తూ ఏళ్ల తరబడి చాలీచాలని జీతాలతో వెట్టి చాకిరికి గురవుతూ కార్మికులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామపంచాయతీ సిబ్బందిని అందర్నీ పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి 30% పిఆర్సి ప్రకారం 19,000 కనీస వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. విధి నిర్వహణలో మరణించిన ప్రతి కుటుంబానికి 10 లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని ఈఎస్ఐపీఎఫ్తో పాటు గుర్తింపు కార్డులు అందించాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, పాత పద్ధతిలోనే వివిధ కేటగిరీలను యధాఇధిగా కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేపీసీ



మండల చైర్మన్ కొల్లూరు ఆంజనేయులు, జిల్లా కన్వీనర్లు గడ్డం ఈశ్వర్, బండెల బిక్షం, మండల నాయకులు ఆడెపు స్వామి, గోసంగి పరమేష్, భోగారం వీరస్వామి, బొట్ల గణేషన, గంధముల నరసింహ, ఆడెపు ఇస్తరి, కృపాకర్, బొట్ల అరుణ, బైరపాక సర్వయ్య, మరియాల యాదయ్య, మనమ్మ, యాదమ్మ, ఎల్లమ్మ, మదర్ దయాకర్, వెంకటయ్య, మైసయ్య, ఎల్లయ్య, జహంగీర్, బిక్షపతి, రాములు, అంజయ్య, ఎట్టమ్మ, పద్మ, పెద్దలు బాలనరసింహ పాల్గొన్నారు.

# యాదాద్రీశుడికి వెండి కలశాల తయారీ నిమిత్తం నగదు బహూకరణ

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి దేవస్థానానికి ఆరు వెండి కలశాల తయారీ నిమిత్తం యాదగిరిగుట్టకు చెందిన గౌలికార్ నరోజీ జ్ఞాపకార్థం గౌలికార్ శ్యాంలాల్ రూ.2.51 లక్షల నగదును దేవస్థాన సహాయ కార్యనిర్వహణాధికారి రఘుబాబుకు అందజేశారు. గురువారం శ్రీస్వామి వారి దర్శనార్థం కుటుంబసమేతంగా విచ్చేసిన వీరు దర్శనానంతరం ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు

# ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

మోటకొండూర్ ప్రభాతవార్త:
ముస్లింలు అత్యంత పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని గురువారం మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. నెల రోజులపాటు ఉపవాసదీక్ష పాటించి నిష్ఠగా ప్రార్థనలు చేశారు. బుధవారం సాయంత్రం చంద్రుడు కనబడటంతో దీక్ష ముగించారు. గురువారం ఉదయం నుంచి ముస్లింలు ప్రార్థన స్థలాలకు వెళ్లి ప్రార్థనలు చేశారు. పిల్లపెద్దలు కొత్త బట్టలు ధరించారు. ఒకరికొకరు ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ కార్డులు పంపిణీ చేసిన బీర్ల ఐలయ్య

గుండాల ప్రభాతవార్త:



మండల కేంద్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య పర్యటించారు. గుండాల మండల కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ షర్ఫుద్దీన్ ఇంట్లో బక్రీద్ పండుగ సందర్భంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. దింతో పాటు కాంగ్రెస్ పార్టీ ఇన్సూరెన్స్ కార్డులను పంపిణీ చేశారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కొలిపాక నరసింహను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అంతకు ముందు ఆవుల కొండయ్య తల్లి మృతిచెందగా వారి కుటుంబాన్ని బీర్ల ఐలయ్య పరామర్శించారు. వీరితో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జగదీశ్వర్ రెడ్డిని కలిసిన ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి ప్రవీణ్, డైరెక్టర్లు

రాజాపేట ప్రభాతవార్త:
ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ మిగతా డైరెక్టర్లు గురువారం సూర్యాపేటలో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డిని కలిశారు. ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు కలిసి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి అభిషేక లడ్డు ప్రసాదం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల బిఆర్ఎస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు నాగిర్తి రాజిరెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, జాల సర్పంచి గుంటి మధుసూదన్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి జెల్ల బిక్షపతి గౌడ్, జాల సర్పంచి గుంటి మధుసూదన్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి జెల్ల బిక్షపతి గౌడ్, ఎర్రగోకుల జస్వంత్, గంధమల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ దంపతులను రాజాపేట టిఆర్ఎస్ నాయకులను మంత్రి జగదీషన రెడ్డి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మంత్రి జగదీష్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

# మన పాలనలో అభివృద్ధి సంక్షేమం ఉంది

మొదటి పేజీ తరువాయి



అన్నారు. కాంగ్రెస్ 50 ఏండ్ల పాలనలో కక్షలు కారుణ్యాలు తప్ప అభివృద్ధిపై సోయి లేదన్నారు. కాంగ్రెస్ వాళ్లు కెసిఆర్‌ను దించాలి జైల్లో పెట్టాలని మాట్లాడుతున్నారని తుంగతుర్తి నియోజకవర్గంలో 49,130 మందికి పెన్షన్లను 10,374 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, 8245 మందికి కెసిఆర్ కిట్, 8643 మందికి సిఎం రిలీఫ్ ఫండ్, 93,929 మందికి రైతులకు రైతు బంధు అందించామని, 959 మంది రైతులు వివిధ కారణాలతో మరణిస్తే రైతు భీమా 47.95 కోట్లు పంపిణీ చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళిత బంధు పథకం ద్వారా 2400 కుటుంబాలకు 240 కోట్ల ఆర్థికసాయం చేసి వారికి స్వయం ఉపాధి కల్పిస్తామన్నారు. యాదవులకు గొర్రెల పంపిణీ ద్వారా 8456 మందికి 105.82 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం అందించిందన్నారు. ముదిరాజ్‌లకు ఉచిత చేప పిల్లల పథకానికి ఒక కోటి 72 లక్షలను ఖర్చు చేసిందన్నారు. రైత వేదిక నిర్వహణ కోసం 6.16 కోట్లు, వైకుంఠధామాలకు 32.94 కోట్లు, పల్లె ప్రకృతి వనాలకు 9.24 కోట్లు అభివృద్ధి పనులకు ఖర్చు చేశామని చెప్పారు. ఇవే కాక అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి వైపు నడిపిస్తామన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోని ప్రాంతంగా చెప్పుకోవచ్చు. నియోజకవర్గం ఏర్పడిప్పటి నుంచి కాంగ్రెస్, కమ్యూనిస్టు, టిడిపి పార్టీలు ఎమ్మెల్యేలుగా గెలిచి అభివృద్ధి చేయలేదని వాస్తవం. టిఆర్ఎస్ 14 ఏండ్ల తర్వాత తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి చిరునామాగా నిలిచి తుంగతుర్తి అభివృద్ధి గురించి చెప్పాలంటే 2014 ముందు 2104 తర్వాన అవగాహనతో పరిశీలిస్తే తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. 2014 వరకు అభివృద్ధి అంటే తెలియదు. 2104 తర్వాత వచ్చిన విప్లవాత్మక మార్పులతో టిఆర్ఎస్ అధికారంలోకి రావడం సిఎం కెసిఆర్ బాధ్యతలు స్వీకరించడం తుంగతుర్తి నియోజకవర్గంలో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. తుంగతుర్తి నియోజకవర్గంలో పలుమార్లు పర్యటించిన అనుభవం ఉన్న కెసిఆర్ ఇక్కడ బాధలు పోవాలంటే ఉద్యమకారుడైతే ప్రజల ఆకాంక్షలు తీరుస్తాడని కలిసి తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలకంగా ఉన్న గాదరి కిషోర్‌కుమార్‌ను తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థికి ఎంపిక చేశామని చెప్పారు. ఎమ్మెల్యేగా గెలిచిన కిషోర్ నియోజకవర్గ అభివృద్ధికి నాంది పలుకుతూ అహర్నిషలు కష్టపడి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ రెండు పర్యాయాలు



ఎమ్మెల్యేగా గెలిచి 64 సంవత్సరాలలో జరగని అభివృద్ధి పదేండ్లలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించారు. గిరిజనుల కోరిక మేరకు నియోజకవర్గంలో 28 తండాలను గ్రామపంచాయతీలుగా చేసి 6 శాతం నుండి 10 శాతం రిజర్వేషన్లు కల్పించామన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ భూతి నుండి రక్షించామన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు మూడు మెడికల్ కాలేజీలు తీసుకొచ్చిన ఘనత కెసిఆర్‌దేనని అన్నారు. యాదాద్రి దేవస్థానాన్ని తిరుమల తిరుపతి ధీటుగా నిర్మించామన్నారు. కాంగ్రెస్, బిజెపి చెప్పే మోసపూరిత మాటలు నమ్మవద్దని ఆగం కాకుండా మూడోసారి ముఖ్యమంత్రిగా, మూడోసారి కిశోర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని అన్నారు. మోత్కూరు, తిరుమలగిరి ఒక్కొక్క మున్సిపాల్టీకి 10 కోట్లు మంజూరు చేయిస్తానని కొన్ని గ్రామాలలో జగదీశ్వర్‌రెడ్డి నేను ముఖ్యమంత్రితో మాట్లాడుతానని అన్నారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా కిషోర్‌ను 40 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్, బిజెపి డబ్బులిస్తే తీసుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

## మా అభివృద్ధి ఏమిటో చూపిస్తాం : మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

మా తొమ్మిదేండ్ల పాలనలో అభివృద్ధి ఎంత చేశామో చూపిస్తామని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఉమ్మడి నల్గొండ జిల్లాలో అభివృద్ధి జరగలేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సూర్యాపేట, తుంగతుర్తి ఉమ్మడి నల్గొండ జిల్లాలో భూమి సాగు పెంచామని దేశానికి నల్గొండ జిల్లాలో 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతై అన్నపూర్ణగా మారిందని చెప్పారు. ఈ కార్యక్రమానికి మొదటగా మున్సిపాల్టీ భవనానికి అభివృద్ధి పనులు సుమారు 60 కోట్ల నిధులకు మంత్రి కెటిఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం ర్యాలీగా సభా ప్రాంగణానికి చేరుకొని సాయిచంద్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి ఎమ్మెల్యే అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మెన్లు గుజ్జ దీపిక యుగంధర్‌రావు, బండ నరేందర్‌రెడ్డి, ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఆయిల్‌ఫెడ్ చైర్మెన్లు రామకృష్ణారెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మున్సిపల్ చైర్మెన్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, పిఎసిఎస్ చైర్మెన్లు, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో బక్రీద్

### త్యాగానికి ప్రతీక

### ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి, ప్రజాప్రతినిధులు, నాయకులు



ప్రభాతవార్త, సూర్యాపేట : జిల్లాలో ముస్లింలు బక్రీద్ పర్వదిన వేడుకలను అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. హజ్రత్ ఇబ్రహీం, ఇస్మాయిల్ అలై హిస్సలామ్‌ల త్యాగాలను స్మరించుకుంటూ పండుగను జరుపుకున్నారు. దైవధర్మాన్ని ప్రవచానికి పరిచయం చేస్తూ అల్లా ఔన్నత్యాన్ని, గొప్పతనాన్ని తెలియజేసే రోజు బక్రీద్. త్యాగ ధనుల త్యాగాలను స్మరించుకుంటూ ముస్లింలు జరుపుకునే పర్వదినమే ఈదుల్ హజ్ హ దీనిని బక్రీద్ అంటారు. అరేబియా దేశం మక్కా నగరంలో లక్షలాది మంది యాత్రికులతో పవి త్రమైన మక్కా నగరం కళకళలాడుతుంది. ప్రవక్త ప్రవచనాలు భక్తులు పాటిస్తారు. త్యాగానికి ప్రతీకగా బక్రీద్‌ను పేర్కొంటారు. చేసిన త్యాగాలు ఎప్పటికీ వృధా కావు, చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయనడానికి బక్రీద్ పర్వదినాన్ని చెప్పు కోవచ్చు. ఎన్ని కష్టాలు వచ్చినా అధిగమించడంలో కృషి ప్రముఖ పాత్ర వహిస్తుంది. సమాజంలోని ప్రజల పట్ల సహనం, త్యాగం, ప్రేమ తదితర మంచి లక్షణాలను అలవర్చుకోవాలి. పది మంది మంచిని కోరుకోవాలి. వ్యక్తి గురించి కాకుండా సమాజం, సంఘం గురించి ఆలోచించాలి. పేద ప్రజల అవసరాలను గుర్తించి సహకరించాలి. వారి సంక్షేమంలో భాగస్వామ్యమైనప్పుడే వారి అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడే గుర్తింపు వస్తుంది. త్యాగాలను గురు్తు చేసుకోవచ్చు. త్యాగం చేసిన మహనీయులు హజ్రత్ ఇబ్రహీం, ఇస్మాయిల్‌ల ఆదర్శాలు, స్పూర్తి కొనసాగించాలి. మనోవాంఛల త్యాగం ఎంతో ముఖ్యమైనది. బక్రీద్ పర్వదినం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకోవడంతో వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. సూర్యాపేట పట్టణంలో విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, కరుణలకు ప్రతిరూపమే బక్రీద్ అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలు చేపట్టిన ప్రార్థనల్లో మంత్రి పాల్గొని అలయ్ బలయ్ చేసుకున్నారు. మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. సర్వమత సౌభ్రాతృత్వానికి తెలంగాణ ప్రతీక అన్నారు. అదే విధంగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కూడా ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపి త్యాగాలకు ప్రతీక బక్రీద్ అన్నారు. కోదాడ, తుంగతుర్తి, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో కూడా బక్రీద్ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా నియోజకవర్గాల్లో ముస్లింలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ప్రజాప్రతినిధులు ఈద్గాల వద్ద ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపి అలయ్ బలయ్ చేసుకున్నారు. ఈద్గాల వద్ద మత పెద్దలు బక్రీద్ ప్రాధాన్యతను తెలియజేశారు. అల్లా ఆదేశం ప్రకారం ఇబ్రహీం తన ఏకైక పుత్రుడు అయిన ఇస్మాయిల్‌ను బలి ఇవ్వడానికి సిద్ధమవుతాడు. సదరు సంప్రదాయాన్ని స్మరిస్తూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారు. మహ్మద్ ప్రవక్త మక్కా నుండి మదీనాకు తరలివెళ్లడాన్ని హి జ్రీగా పేర్కొంటారు. ప్రతి ముస్లిం తన జీవిత కాలంలో ఒక్కసారైనా హజ్ యాత్ర చేయాలన్నది ఇస్లాం మత సూత్రాల్లో పేర్కొన్నారు. త్యాగనిరతితో పాటు స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవతను వెదజల్లాలన్నదే బక్రీద్ పండుగలో ప్రధాన పరమార్థం దాగి ఉంది. ఈ నేపథ్యంలో ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల మధ్య అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రధానంగా ముస్లింలు రంజాన్, బక్రీద్ ఘనంగా జరుపుకుంటారు.

# కాంగ్రెస్ పార్టీ శ్రేణులలో జోష్ నింపిన భట్టి పాదయాత్ర

### పాశం నరేష్‌రెడ్డిని అభినందించిన భట్టి విక్రమార్క



తిప్పర్తి, జూన్29, ప్రభాతవార్త: కాంగ్రెస్ శాసన సభాపక్ష నాయకుడు మల్లు భట్టి విక్రమార్క నిర్వహిస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర గురువారం బుధవారం సాయంత్రం 9 తరువాత ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో ప్రవేశించింది. జూన్ మొదటి వారంలో నక్కల గండి తండా వద్ద నల్లగొండ జిల్లాలోకి ప్రవేశించింది. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 1000 కిలోమీటర్ల పూర్తి చేసుకున్న సందర్భంగా మల్లేపల్లి మండల గుమ్మడవెల్లి గ్రామంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పైలాన్‌ను టిపిసిసి స్టార్ క్యాంపెయినర్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆవిష్కరించారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 100 రోజులు, 1100 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేతేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్‌కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. భట్టి విక్రమార్క పాదయాత్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులలో ఫుల్ జోష్ నింపింది. బుధవారం నాడు మోతే మండలం మామిళ్ళగూడెం, ఖమ్మం జిల్లా నాయకన్ గూడెం గ్రామాల మధ్య ఖమ్మం జిల్లాలోని ప్రవేశించింది. నక్కలగండి నుండి పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భట్టి విక్రమార్కతో వెన్నంటి నడిచిన నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డిని శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఓయు జెఎసి అధ్యక్షులు, టిపిసిసి అధికార ప్రతినిధి లోకేష్‌యాదవ్, పిసిసి నాయకులు డాక్టర్ విజయ్‌కుమార్ కూడా ఉన్నారు.